FOR ADS...
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :160 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ శుక్రవారం- 30 - జనవరి - 2026

# ఏపీకి త్వరలో 750 ఎలక్ట్రిక్ బస్సులు



విజయవాడలోని ఆర్టీసీ కార్యాలయంలో స్త్రీశక్తి పథకంపై ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో కలిసి సమీక్షించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇప్పటివరకు

సుమారు 40 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారన్న మంత్రి

అధునాతన సౌకర్యాలతో కూడిన ఎలక్ట్రిక్ బస్సులు

త్వరలో అందుబాటులో వస్తాయని వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రవాణా రంగంలో కీలక మార్పులకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, త్వరలోనే రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని మిగతా..2లో

# జీవితకాల గరిష్టానికి బంగారం, వెండి ధరలు- రూ.4లక్షలు దాటిన సిల్వర్



మార్కెట్‌లో రికార్డ్ స్థాయి లాభాలు

పెట్టుబడిదారుల నుంచి బారీగా పెరిగిన డిమాండ్

అమరావతి : అంతర్జాతీయ మార్కెట్లలో రికార్డ్ స్థాయి లాభాలు, పెట్టుబడిదారుల నుంచి భారీ డిమాండ్ నేపథ్యంలో బంగారం, వెండి ధరలు గురువారం జీవితకాల గరిష్టస్థాయిని నమోదు చేశాయి. ఫ్యూచర్ ట్రేడింగ్‌లో కిలో వెండి ధర 4 లక్షల రూపాయలు దాటగా, 10గ్రాముల బంగారం ధర లక్షా 80వేల రూపాయలుగా నమోదైంది. గురువారం 22వేల 90రూపాయల వృద్ధితో వెండి కిలో ధర 4 లక్షలా 7వేల 4వందల 56కు చేరింది. కొనుగోలుదారుల డిమాండ్ కారణంగా 14వేల 5వందల 86 రూపాయలు పెరిగి, 10గ్రాముల బంగారం ధర లక్షా 80వేల 5వందలా ఒక రూపాయితో నూతన గరిష్టాన్ని నమోదు చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ఫ్యూచర్స్ తొలిసారి ఔన్స్‌కు 5వేల 6వందల డాలర్ల మార్క్‌ను అధిగమించాయి. మిగతా..2లో

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి విజయసాయిరెడ్డి విజ్ఞప్తి



- విమానయాన భద్రతపై దృష్టి పెట్టాలని రామ్మోహన్ నాయుడుకు విజయసాయి విజ్ఞప్తి
- దేశీయ విమానయానం ఏటా 10-12 శాతం వృద్ధి చెందుతోందని వెల్లడి
- ఇటీవలి ఘటనలతో ప్రయాణికుల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని ఆందోళన
- డీజీసీఏ ఆధునికీకరణ, ఏటీసీ సిబ్బందిని పెంచాలని సూచన

ఢిల్లీ: భారత విమానయాన రంగంలో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయడంపై తక్షణమే దృష్టి సారించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ

## బాసర టూ భద్రాచలం..గోదావరి

# పరీవాహక గుడులన్నీ అభివృద్ధి

మేడారం మాస్టర్ ప్లాన్ సిద్ధం
కేసీఆర్‌కు సిట్ నోటీసులు..
కీలక నిబంధనలివే..
మహిళా పోలీస్ కమాండోను కొట్టి చంపిన భర్త! గర్భవతి అని తెలిసీ.
కేసీఆర్‌కి సిట్ నోటీసులు..
మహేశ్ గౌడ్ రియాక్షన్..
ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన మంత్రి నిర్మలా సీతారామన్! జీడీప



మేడారం, జనవరి 29 : బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీ పరీవాహక ప్రాంతంలోని రాష్ట్రంలోని ఆలయాలన్నీ అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. రూ.250 కోట్ల నిధులతో వాటి అభివృద్ధికి మేడారంలోనే జరిగిన క్యాబినెట్ సమావేశం తీర్మానించిందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కతో కలిసి మేడారం గద్దెల ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. కుంభమేళాను తలపించేలా మేడారానికి భక్తులు పోటెత్తుతున్నారన్నారు. జాతరకొచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లన్నీ చేశామని, కావాలని చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని చెప్పారు. ఇప్పటికే సుమారు 80 లక్షల మేర వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారని తెలిపారు. మేడారం జాతరకు కేంద్రం అంతంత మాత్రంగా మాత్రమే నిధులు కేటాయించిందని ఆయన ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా రూ.3.26 కోట్ల నిధులను కేంద్రం కేటాయించిందని చెప్పారని, జాతరకు జాతీయ హోదా కల్పించాలంటే ఆయన స్పందించలేదని పొంగులేటి వెల్లడించారు. కాగా, మేడారం జాతర మాస్టర్‌ప్లాన్ సిద్ధమైందని, త్వరలోనే శాశ్వత నిర్మాణాలు చేపడుతామన్నారు. ఇందు కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించగా, మరో 42 ఎకరాలు సేకరిస్తామని పొంగులేటి తెలిపారు.

## తల్లి అంజనాదేవి పుట్టినరోజు - 2 జిరాఫీలను

# దత్తత తీసుకున్న పవన్‌కల్యాణ్

- విశాఖలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటన
- ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల సందర్శించిన పవన్
- జంతు సంరక్షణకు కార్పొరేట్ సంస్థలు ముందుకురావాలని పిలుపు
- జూపార్కులో ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను ప్రారంభించిన పవన్



అమరావతి : ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విశాఖలో పర్యటించారు. ఈ క్రమంలో ఆయన ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలను సందర్శించారు. జూపార్కులో 2 జిరాఫీలను ఏడాది పాటు దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. నేడు తన తల్లి అంజనాదేవి పుట్టినరోజు సందర్భంగా జిరాఫీలను దత్తత తీసుకుంటున్నట్లు పవన్ వివరించారు.

ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్ : ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆ రెండు జిరాఫీలకు సంవత్సరం పాటు అయ్యే ఖర్చు తానే భరించనున్నట్లు వెల్లడించారు. జంతు సంరక్షణకు కార్పొరేట్ సంస్థలు ముందుకు

## సమాజాన్ని చీల్చే ప్రమాదం'

## కొత్త నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే



- కొత్త నిబంధనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు
- అప్పటిదాకా కొత్త నిబంధనలను నిలిపివేయాలని ఆదేశం

ఢిల్లీ : ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ భావనను పెంపొందించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఇటీవల తీసుకొచ్చిన నూతన నిబంధనలు వివాదాస్పదంగా ఉన్నాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. కొత్త నిబంధనలపై అత్యున్నత ధర్మాసనం స్టే విధించింది. నిబంధనల్లో స్పష్టత లేకపోవడం, దుర్వినియోగానికి అవకాశం ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వం, యూజీసీలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ నిబంధనలు అమల్లో ఉండవని స్పష్టం చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొత్త నిబంధనలను నిలిపివేయాలని

# రాహుల్, ఖర్గేలతో భేటీ సక్సెస్

**'మేమంతా ఒక్కటే' అంటూ క్లారిటీ ఇచ్చిన శశి థరూర్**

- ఢిల్లీలో కీలక పరిణామం, గంటకు పైగా సాగిన సమావేశం
- సీఎం రేసులో లేనని థరూర్ స్పష్టీకరణ
- కొచ్చి సభలో అవమానం, కేరళ పాలిటిక్స్‌పై చర్చ



ఢిల్లీ : గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, ముఖ్యంగా అగ్రనేత రాహుల్ గాంధీ తీరుపై అసంతృప్తితో ఉన్నారనే వార్తల మధ్య సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ ఎట్టకేలకు స్పందించారు. గురువారం ఆయన ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలతో అత్యంత కీలకమైన సమావేశం నిర్వహించారు. భేటీ అనంతరం బయటకు వచ్చిన థరూర్, "అంతా బాగుంది. పార్టీ నాయకత్వంతో నాకు ఎలాంటి విభేదాలు లేవు. మేమంతా ఒకే మాటపై ఉన్నాం. కలిసి ముందుకు సాగుతాం" అని ప్రకటించారు.

**పార్లమెంట్ సముదాయంలో గంటపాటు చర్చలు**

ఈ కీలక సమావేశం పార్లమెంట్ భవన సముదాయంలోని మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో జరిగింది. సుమారు గంటకు పైగా ఈ భేటీ కొనసాగింది. ఇందులో రాహుల్, ఖర్గేలతో పాటు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

## ప్రపంచానికి భారత్ ఆశాకిరణం- ఈయూతో

# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం శుభసూచికం

అభివృద్ధి ఫలాలు చివరివ్యక్తి వరకు చేరాలన్నదే తమ సంకల్పమన్న ప్రధాని



ఢిల్లీ : భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ఆకాంక్షల భారత్‌కు, ఆశావహ యువతకు, ఆత్మనిర్భర్ భారత్‌కు స్వేచ్ఛా వాణిజ్యమని వ్యాఖ్యానించారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఒప్పందం భారత్‌ను మరింత ఆత్మవిశ్వాసం గల, పోటీ సామర్థ్యం ఉన్న, ఉత్పాదక దేశంగా మార్చే కీలక అడుగు అని తెలిపారు. శు భసూచికమని కూడా అన్నారు. భారత తయారీ రంగానికి ఆ ఒప్పందం గొప్ప అవకాశమని ప్రధాని మోదీ అన్నారు. ముఖ్యంగా దేశీయ తయారీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సామర్థ్యాలను పెంచుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. మిగతా..2లో

## కేసీఆర్ కు సిట్ నోటీసులపై

## మహేశ్ గౌడ్ స్పందన..



- కేసీఆర్ పై తమకు గౌరవం ఉందన్న మహేశ్ గౌడ్
- విచారణ పారదర్శకంగా జరుగుతోందని వ్యాఖ్య
- పూర్తి స్థాయిలో విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్న మహేశ్

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# మరో కీలక పరిణామం

- ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక మలుపు
- కేసీఆర్ ఇంటికి వెళ్లి నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు
- రేపు మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు రావాలని నోటీసులు



హైదరాబాద్ : ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. హైదరాబాద్ నందినగర్ లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. రేపు మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 65 ఏళ్ల వయసు దృష్ట్యా పీఎస్ కు రావాల్సిన అవసరం లేదని తెలిపారు. విచారణకు హాజరయ్యేందుకు హైదరాబాద్ పరిధిలోని అనువైన ప్రాంతం వివరాలు తెలపాలని సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే కేటీఆర్ , హరీశ్ రావు, సంతోశ్ రావులను ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించిన విషయం విధితమే.

**మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులు**

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం : రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తును వేగవంతం చేసింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీసు అధికారులను అరెస్ట్ చేయగా, ప్రభాకర్ రావును సైతం పలుమార్లు ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించింది. మిగతా..2లో

## మేడారంలో మొక్కులు చెల్లించుకున్న

## కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం



మిగతాది 2లో

- మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను సందర్శించిన కేంద్ర మంత్రులు
- గద్దెలపై నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న ఓరం, కిషన్ రెడ్డి
- గిరిజనుల మహా కుంభమేళా ఈ జాతర అని అభివర్ణించిన జువల్ ఓరం
- రూ.890 కోట్లతో సమ్మక్క-సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు
- గిరిజన అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం పూర్తి మద్దతు ఇస్తుందని వెల్లడి

మొదటి పేజి తరువాయి

## తల్లి అంజనాదేవి పుట్టినరోజు
## 2 జిరాఫీలను దత్తత తీసుకున్న పవన్‌కల్యాణ్

రావాలని పవన్ పిలుపునిచ్చారు. జూపార్కులో జంతువులకు అందించే ఆహారం, వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. ఏనుగులు, జిరాఫీలకు స్వయంగా ఆహారం అందించారు. జూపార్కులో ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత కంబాలకొండ ఎకో పార్కులో నగరవనాన్ని ప్రారంభించి, పార్కులోని చెక్క వంతెనపై కనోపీ వాక్ చేశారు. అక్కడున్న రకరకాల మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ, పర్యావరణ పరిరక్షణ విషయాల్లో మంత్రి పవన్ కల్యాణ్ ఎప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. ఈ క్రమంలోనే ఆయన రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఎకో పార్కుల నిర్వహణ వాటి ఆధునికీకరణకు చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఎన్నో ప్రత్యేకతలు: దేశంలోని పెద్ద జూలలో ఒకటైన ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల 625 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇక్కడ సుమారు 123 జాతులకు చెందిన 840కి పైగా జంతువులు, పక్షులు, సరీసృపాలు సంరక్షణలో ఉన్నాయి. అడవికి సమానమైన సహజ వాతావరణంలో వన్యప్రాణులను ఉంచడం ఈ జూ విశేషం. ఎప్పుడూ వన్యప్రాణుల కేకలు, పులుల గాండ్రింపులు, ఎలుగుబంటి అరుపులు, పక్షుల కిలకిలరావాలు, నెమళ్ల నాట్యాలతో విశాఖలోని ఈ ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల కళకళలాడుతూ ఉంటుంది. అడవుల్లో స్వేచ్ఛగా సంచరించే జంతువుల కంటే ఇక్కడ ఉంటే వాటి జీవనశైలి అమలులో కొన్ని తేడాలు ఉంటాయి. వీటికి సమతుల్య ఆహారంతో పాటు వ్యాయామం, వైద్య సంరక్షణతో ప్రత్యేక పద్ధతుల్లో జీవన నియమాలు పాటిస్తారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి
## విజయసాయిరెడ్డి విజ్ఞప్తి

మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరారు. దేశంలో విమాన ప్రయాణాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, భద్రతాపరమైన చర్యలు కూడా అదే స్థాయిలో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విజయసాయి రెడ్డి తన ప్రకటనలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. "భారత్‌లో దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య ఏటా 10 నుంచి 12 శాతం పెరుగుతోంది. 2047 నాటికి దేశవ్యాప్తంగా 400 విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్పుడు, ఆ వృద్ధికి తగ్గట్టుగా విమాన ట్రాఫిక్ భద్రతను కూడా మెరుగుపరచాలి" అని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కాలంలో చోటుచేసుకుంటున్న కొన్ని సంఘటనల వల్ల ప్రయాణికుల్లో భద్రతపై విశ్వాసం సన్నగిల్లుతోందని విజయసాయి రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)ను ఆధునికీకరించాలని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)లో సిబ్బందిని, సాంకేతికతను బలోపేతం చేయాలని సూచించారు. విమానాల నిర్వహణలో లోపాలు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కీలకమైన అంశంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యక్తిగతంగా దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏపీకి త్వరలో 750 ఎలక్ట్రిక్ బస్సులు

రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. విజయవాడలోని ఆర్టీసీ కార్యాలయంలో నిన్న స్త్రీశక్తి పథకంపై ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. స్త్రీశక్తి పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇప్పటివరకు సుమారు 40 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని ప్రభుత్వం భారంగా కాకుండా, ప్రజల పట్ల బాధ్యతగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ విజయానికి 48 వేల మంది ఆర్టీసీ సిబ్బంది కృషే ప్రధాన కారణమని ఆయన ప్రశంసించారు. రాష్ట్రంలో ప్రజారవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రెట్రోఫిట్మెంట్ బస్సులపై పరిశీలన కొనసాగుతోందని, అధునాతన సౌకర్యాలతో కూడిన ఎలక్ట్రిక్ బస్సులను త్వరలో అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. పల్లెవెలుగు సర్వీసుల్లోనూ ఏసీ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళలు ఉచితంగా ప్రయాణించేలా అన్ని ప్రాంతాల్లోనూ ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిష్కారం కాని అనేక సమస్యలను కూటమి ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోందని రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. టికెట్ ఆదాయంపైనే ఆధారపడకుండా ఆర్టీసీ కార్గో సర్వీసుల ద్వారా రూ.200 కోట్ల ఆదాయం ఆర్జించిందని మంత్రి వెల్లడించారు. కార్గో ఆదాయంలో అగ్రస్థానంలో నిలిచిన జిల్లా అధికారులను ప్రశంసాపత్రాలు, నగదు పురస్కారాలతో సత్కరించారు. అనంతరం విజయవాడ బస్టాండ్‌లోని కార్గో సర్వీసు నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు.

## మేడారంలో మొక్కులు చెల్లించుకున్న
## కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం

హైదరాబాద్: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరను కేంద్ర మంత్రులు గురువారం సందర్శించారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద వారికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సాదర స్వాగతం పలికారు. గిరిజన డప్పు వాయిద్యాల మధ్య ఆలయంలోకి ప్రవేశించిన కేంద్ర మంత్రులు, గద్దెలపై 'నిలువెత్తు బంగారం' సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం జువల్ ఓరం మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క - సారలమ్మ జాతర గిరిజనుల మహా కుంభమేళా అని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, 20 ఏళ్ల తర్వాత మళ్లీ ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు. గిరిజన సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందని, పీఎం జన్‌మన్ పథకం కింద రూ. 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య పాఠశాలలు కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, జాతర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. ఈ ప్రాంత పర్యాటక అభివృద్ధికి రూ. 80 కోట్లు, రామప్ప ఆలయానికి రూ. 40 కోట్లు, జాతర ఏర్పాట్లకు ఈ ఏడాది రూ. 3.70 కోట్లు కేటాయించినట్లు వివరించారు. మేడారంలో సమ్మక్క - సారలమ్మ పేరుతో రూ. 890 కోట్ల వ్యయంతో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. త్వరలోనే ప్రధాని ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభిస్తారని ఆయన స్పష్టం చేశారు.

## కేసీఆర్ కు సిట్ నోటీసులపై మహేశ్ గౌడ్ స్పందన..

నంది నగర్ లోని ఆయన నివాసంలో సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. కేసీఆర్ వయసును దృష్టిలో ఉంచుకొని ఆయన కోరిన ప్రదేశంలోనే విచారిస్తామని సిట్ అధికారులు తమ నోటీసుల్లో పేర్కొన్నారు. మరోవైపు, కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ వ్యవహారంలో పారదర్శకంగా సిట్ విచారణ జరుగుతోందని ఆయన అన్నారు. కేసీఆర్ పై తమకు ఎంతో గౌరవం ఉందని... అయితే, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవరెవరి భాగస్వామ్యం ఉందో నిగ్గుతేలాల్సి ఉందని చెప్పారు. అప్పటి సీఎం, మంత్రుల ఆదేశాలు లేకుండా ఇంతటి భారీ స్థాయి ఉల్లంఘనలు జరిగే అవకాశమే లేదని ఆయన అన్నారు. పూర్తి స్థాయిలో సిట్ దర్యాప్తు జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఎవరికైనా నోటీసులు ఇచ్చే అధికారం సిట్ కు ఉందని... కేసీఆర్‌కు నోటీసుల విషయంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని చెప్పారు. బాధ్యులు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

## రాహుల్, ఖర్గేలతో భేటీ సక్సెస్

కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. తమ మధ్య ఉన్న మనస్పర్ధలు, కేరళ రాజకీయాలు, పార్టీ వ్యూహాలపై వారు కూలంకషంగా చర్చించారు. "మా ఇద్దరు అగ్రనేతలతో (ఖర్గే, రాహుల్) చర్చలు జరిపాను. సమావేశం చాలా నిర్మాణాత్మకంగా, సానుకూలంగా జరిగింది" అని థరూర్ మీడియాకు వెల్లడించారు.

సీఎం రేసులో లేను

త్వరలో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై చర్చ జరిగిందా? అని విలేకరులు ప్రశ్నించగా, థరూర్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "ఆ విషయం అసలు చర్చకు రాలేదు. సీఎం రేసులో ఉండటానికి, అభ్యర్థిగా ఉండటానికి నాకు ఆసక్తి లేదు. ప్రస్తుతం నేను తిరువనంతపురం ఎంపీగా ఉన్నాను. అక్కడి ఓటర్ల విశ్వాసం నాపై ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను కాపాడటమే నా బాధ్యత. నా పని నేను చేసుకుంటాను" అని ఆయన క్లారిటీ ఇచ్చారు. అధిష్టానంతో జరిగిన భేటీ పట్ల తాను పూర్తి సంతృప్తితో ఉన్నట్లు తెలిపారు.

అసలు గొడవ ఎందుకు?

గత వారం పార్టీ కీలక వ్యూహరచన సమావేశానికి థరూర్ వెళ్లకపోవడంతో వివాదం బయటపడింది. ఆయన పార్టీపై కోపంతో ఉన్నారని వార్తలు వచ్చాయి. జనవరి 19న కొచ్చిలో జరిగిన 'మహా పంచాయత్' కార్యక్రమంలో రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు థరూర్‌ను నొప్పించింది. స్థానిక సంస్థల విజేతలను సత్కరించే ఆ సభలో, రాహుల్ గాంధీ వేదికపై ఉన్న ఇతర నేతల పేర్లను ప్రస్తావించారు. కానీ నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన, సీడబ్ల్యూసీ (జఔజ) సభ్యుడైన థరూర్ పేరును మాత్రం రాహుల్ ప్రస్తావించలేదు. పక్కనే ఉన్నా తనను పట్టించుకోకపోవడం, కేరళ రాష్ట్ర నేతలు తనను పదే పదే పక్కన పెట్టడం వంటి చర్యలతో థరూర్ తీవ్ర ఆవేదనకు గురయ్యారని వార్తలు చెక్కర్లు కొట్టాయి.

విదేశాంగ విధానంపై రగడ

ఇది మాత్రమే కాదు, గతంలో భారత్-పాక్ సంబంధాలు, పహల్గాం దాడి విషయంలో థరూర్ చేసిన వ్యాఖ్యలు కూడా వివాదానికి కారణమయ్యాయి. ఆయన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ లైన్‌కు భిన్నంగా ఉన్నాయంటూ సొంత పార్టీ నేతలే విమర్శించారు. ఆయన ఉద్దేశాలను ప్రశ్నించారు. అయితే విదేశాంగ విధానం విషయంలో పక్షపాతం ఉండకూడదని, దేశ ప్రయోజనాలే ముఖ్యమని థరూర్ తన వాదనకు కట్టుబడి ఉన్నారు. థరూర్‌ను బుజ్జగించిన తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ ఇప్పుడు కేరళ ఎన్నికలపై దృష్టి సారించింది. శుక్రవారం మల్లికార్జున ఖర్గే కేరళ నేతలతో మరో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఎన్నికల వ్యూహాలను ఖరారు చేయనున్నారు. కాగా 4 సార్లు ఎంపీగా గెలిచిన థరూర్, ఇటీవల పలు సందర్భాల్లో ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. దీనిపై సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే.

## ప్రపంచానికి భారత్ ఆశాకిరణం- ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం శుభసూచికం

మొదటి పేజి తరువాయి

ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ద్వారా భారత పరిశ్రమలకు ప్రపంచ మార్కెట్లలో మరింత స్థానం దక్కుతుందని, ఇది భారత్‌కు కొత్త శక్తినిస్తుందని చెప్పారు.

### ప్రపంచానికి భారత్ ఆశాకిరణం

భారత ప్రజాస్వామ్యం, జనాభా శక్తి (డెమోక్రసీ డెమోగ్రఫీ) ప్రస్తుతం ప్రపంచానికి ఆశాకిరణంగా మారాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన ఆయన, ఇక్కడి నుంచి ప్రపంచానికి భారత్ సామర్థ్యం, ప్రజాస్వామ్యంపై నిబద్ధత స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న సమయంలో అడ్డంకులు సృష్టించడం కాదని, పరిష్కారాలపై దృష్టి పెట్టాల్సిన సమయమిదని ప్రధాని సూచించారు. "ఇది అడ్డంకుల సమయం కాదు, పరిష్కారాల సమయం. చివరి వ్యక్తికి లబ్ధి చేర్చే దిశగా మనం ముందుకెళ్లాలి" అంటూ ఎంపీలకు పిలుపునిచ్చారు.

### అడ్డంకులు కాదు- పరిష్కారాలే ప్రధానం

ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమని, అయినప్పటికీ దేశ హితమే అందరి లక్ష్యంగా ఉండాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు ఫైళ్లకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లోకి వెళ్లాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఈ



దిశగా రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ వేగంగా దూసుకెళ్తోందని పేర్కొన్నారు. బడ్జెట్‌పై దేశం మొత్తం దృష్టి సారించిందని ప్రధాని అన్నారు. అయితే ఈ ప్రభుత్వ అసలు గుర్తింపు రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ అని తెలిపారు. వేగవంతమైన సంస్కరణలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఎంపీల సహకారంతో రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ మరింత వేగం పుంజుకుందని వ్యాఖ్యానించారు. త్రైమాసికం చాలా పాజిటివ్‌గా ప్రారంభమైందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షించే కేంద్రంగా మారిందన్నారు. ఈ త్రైమాసికం ప్రారంభంలోనే భారత్‌ఈయూ మధ్య ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కుదరడం, భారత యువత భవిష్యత్తు ఎంత ఉజ్వలంగా ఉందో చూపిస్తోందని చెప్పారు.

### మానవ కేంద్రిత నిర్ణయాలే లక్ష్యం

ప్రభుత్వ నిర్ణయాలన్నీ మానవ కేంద్రితంగా ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. సాంకేతికతను స్వీకరిస్తూనే మానవ విలువలను విస్మరించబోమన్నారు. టెక్నాలజీతో కలిసి, సున్నితత్వాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగుతామని తెలిపారు. 21వ శతాబ్దంలో ఒక పావు కాలం పూర్తయిందని, ఇక వచ్చే 25 ఏళ్లు వికసిత్ భారత్2047 లక్ష్య సాధనకు అత్యంత కీలకమని ప్రధాని అన్నారు. ఈ రెండో పావు శతాబ్దానికి ఇది తొలి బడ్జెట్ అని పేర్కొన్నారు. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్న తొలి మహిళా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ప్రశంసించారు. ఇది దేశ పార్లమెంటరీ చరిత్రలో గర్వించదగ్గ ఘట్టమని తెలిపారు.

### భారత్‌ఈయూ మధ్య కీలక ఒప్పందాలు

ఇటీవల ప్రధాని మోదీ, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డర్ లేయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా సమక్షంలో భారత్‌ఈయూ మధ్య పలు కీలక ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు కుదిరాయి. టువార్డ్స్ 2030 జాయింట్ ఇండియాఈయూ కాంప్రెహెన్సివ్ స్ట్రాటజిక్ అజెండా పేరుతో వ్యూహాత్మక దస్త్రం విడుదలైంది. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చర్చల ముగింపుపై రాజకీయ ప్రకటనను వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్, ఈయూ ట్రేడ్ కమిషనర్ మారోస్ షెఫ్కోవిచ్ సంతకం చేశారు. భద్రత, రక్షణ భాగస్వామ్యం, మొబిలిటీ ఫ్రేమ్‌వర్క్ వంటి కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ఇవన్నీ భారత్‌ఈయూ సంబంధాలు మరింత బలపడుతున్నాయని సూచిస్తున్నాయి.

## సోషల్ మీడియాకు దూరంగా మైనర్లు - విధివిధానాలు రూపొందించాలని మంత్రి లోకేశ్ ఆదేశం

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన కఠిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. పూర్తిగా అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

డ్రగ్-ఫ్రీ ఏపీ కరిక్యులమ్ అమలుకు చర్యలు చేపట్టాలన్న మంత్రి లోకేశ్ - సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ

40 వేల ఈగల్ క్లబ్స్ : ఈగల్ యాప్ ను లీప్ యాప్ న కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్) ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు మంత్రులకు వివరించారు. ఎన్ కార్డ్ ప్రణాళికతో పూర్తిగా అనుసంధానం చేసినట్లు తెలిపారు. ప్రణాళికాబద్ధంగా గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణ నెట్ వర్క్ లను ధ్వంసం చేసినట్లు అధికారులు చెప్పారు. 40 వేల ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడంతో పాటు 35,400 అవగాహనా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, ప్రజల్లో గంజాయి, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించినట్లు తెలిపారు. ఈ సమీక్షలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సోషల్ మీడియా యాక్సెస్ : నిర్ణీత వయసుకు లోబడిన మైనర్లను సోషల్ మీడియాకు దూరంగా ఉంచే విషయమై విధివిధానాలను రూపొందించాలని మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. చిన్నారులపై సోషల్ మీడియా నిషేధం విధించే అంశంపై సింగపూర్, ఆస్ట్రేలియా, మలేషియా, ఫ్రాన్స్ లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ను పరిగణలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని అన్నారు. మలేషియాలో మై డిజిటల్ ఐడీ, పాస్ పోర్టు వివరాలతో ఈ-కేవైసీ అనుసంధానం ద్వారా 16 సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకొచ్చారు. చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్న విషయమై మంత్రుల బృంద సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎంత వయోపరిమితి విధించాలనే విషయమై వివిధ దేశాల్లో చట్టాలను పరిశీలించాల్సిందిగా మంత్రుల బృందం అధికారులకు సూచించింది. విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై చర్యలు : సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ పోస్టు చేసే వారితో పాటు కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే హెబిచ్యువల్ అఫెండర్స్ ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు చేపట్టాలని లోకేశ్ స్పష్టం చేశారు. దీనిపై చర్చించేందుకు సోషల్ మీడియా ప్లాట్ ఫాం కంప్లయన్స్ ఆఫీసర్లను కూడా వచ్చే జీవోఎం సమావేశానికి రప్పించాలని సూచించారు. సోషల్



మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై చర్యలు తీసుకునేందుకు సెక్షన్-46 ఐటీ యాక్ట్ ప్రకారం రాష్ట్రస్థాయి అడ్జుడికేటింగ్ ఆఫీసర్ నియామకంపై నోటిఫికేషన్ విడుదల చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్రప్రభుత్వ అధీనంలోని సహయోగ్ పోర్టల్ ద్వారా కొన్ని కేసుల విషయంలో చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంప్యూటర్ రిలేటెడ్ ఎఫెండర్స్, సైబర్ లా ఎఫెండర్స్ కట్టడి, సైబర్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు కొలుసు పార్థసారధి, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు. అనంతరం సచివాలయంలోని తన చాంబర్ లో మంత్రి నారా లోకేశ్ ప్రజలను కలుసుకున్నారు. వివిధ సమస్యలపై వారి నుంచి వినతులు స్వీకరించారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫొటోలు దిగారు.

## సమాజాన్ని చీల్చే ప్రమాదం' కొత్త నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే

మొదటి పేజి తరువాయి

యూజీసీ, కేంద్రాన్ని ఆదేశించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. యూజీసీ నోటిఫై చేసిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (ఉన్నత విద్యాసంస్థల్లో సమానత్వ ప్రోత్సాహం) నిబంధనలు2026 సమాజాన్ని విభజించేలా ఉన్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. "మేము జోక్యం చేసుకోకపోతే ఇది ప్రమాదకర పరిణామాలకు దారి తీస్తుంది. సమాజాన్ని చీల్చే ప్రభావం చూపిస్తుంది" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నెల 13న యూజీసీ ఈ కొత్త నిబంధనలను ప్రకటించింది. వీటి ప్రకారం దేశవ్యాప్తంగా అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో ఈక్విటీ కమిటీలు, ఈక్వల్ అపార్చునిటీ సెంటర్లు ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులను పరిశీలించడం, వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం ఈ కమిటీల ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నాయి. ఈ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, దివ్యాంగులు, మహిళలకు ప్రాతినిధ్యం ఉండాలని నిబంధనలు పేర్కొన్నాయి.

### దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉంది

అయితే, ఈ నిబంధనల్లోని కొన్ని అంశాలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. ముఖ్యంగా సాధారణ వర్గాల (జనరల్ కేటగిరీ) విద్యార్థులకు ఫిర్యాదు చేసే హక్కు లేకపోవడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ కారణంగానే దేశంలోని పలు రాష్ట్రాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ నిబంధనలు ఏకపక్షంగా ఉన్నాయని, దుర్వినియోగానికి అవకాశం ఉందని విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దాఖలైన



పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు, నిబంధనలు అస్పష్టంగా ఉన్నాయని పేర్కొంది. నిపుణులు వీటిని పునఃపరిశీలించి మార్పులు చేయాల్సిన అవసరం ఉందని, లేకపోతే దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉందని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. కోర్టు మరో కీలక అంశాన్ని కూడా ప్రస్తావించింది. నిబంధనల్లోని సెక్షన్ 3(సి) ప్రకారం కుల వివక్షను కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలపై జరిగే వివక్షగానే నిర్వచించడంపై కోర్టు అభ్యంతరం తెలిపింది. అదే సమయంలో సెక్షన్ 3(ఈ)లో వివక్షను మతం, జాతి, లింగం, పుట్టిన ప్రదేశం, కులం వంటి అన్ని అంశాల ఆధారంగా నిర్వచించారని గుర్తించింది. పిటిషనర్ల తరఫున వాదించిన న్యాయవాదులు, నిబంధనలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధమని పేర్కొన్నారు. అన్ని పౌరులకు సమాన రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాష్ట్రానిదని, కానీ ఈ నిబంధనలు సాధారణ వర్గాలను పూర్తిగా పక్కనపెట్టాయని వాదించారు. ఇది సమానత్వం కంటే విభజనకు దారి తీస్తుందని తెలిపారు.

### నిబంధనలు వెనుకడుగు వేసినట్లుగా!

విచారణ సందర్భంగా జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. "విశ్వవిద్యాలయాల్లో స్వేచ్ఛాయుత, సమాన వాతావరణం ఉండాలి. కానీ ఈ నిబంధనలు వెనుకడుగు వేసినట్లుగా కనిపిస్తున్నాయి" అన్నారు. అలాగే 2026 నిబంధనల్లో రాగింగ్ అంశాన్ని ఎందుకు పొందుపరచలేదని ప్రశ్నించారు. మరోవైపు, 2019లో రోహిత్ వేముల, పాయల్ తడ్వి తల్లులు దాఖలు చేసిన పిల్ ఆధారంగానే నిబంధనలు రూపొందాయని సీనియర్ అడ్వకేట్ ఇందిరా జైసింగ్ కోర్టుకు తెలిపారు. కుల వివక్షను పూర్తిగా నిర్మూలించాలన్న రాజ్యాంగ లక్ష్యంతోనే ఈ నిబంధనలు వచ్చాయని ఆమె వాదించారు. అయితే, అన్ని వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు 2026 యూజీసీ నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేస్తూ, అంతవరకు 2012లో ఉన్న పాత నిబంధనలు అమల్లో కొనసాగుతాయని ఆదేశించింది. ఈ అంశంపై తదుపరి విచారణ మార్చి 19న జరగనుంది.

## జీవితకాల గరిష్టానికి బంగారం, వెండి ధరలు- రూ.4లక్షలు దాటిన సిల్వర్

మొదటి పేజి తరువాయి

పారిశ్రామిక డిమాండ్ పెరగటంతోపాటు అమెరికా డాలర్ బలహీనపడటమే వెండి ధరల పెరుగుదలకు కారణమని విశ్లేషకులు అంటున్నారు. బుధవారం రాత్రి హైదరాబాద్ లో 10 గ్రాములు బంగారం(24 క్యారెట్ల) ధర రూ. 1,73,300 పెరిగింది. కొన్ని గంటల వ్యవధిలోనే రూ.12 వేలు పెరిగింది. కిలో వెండి ధర రూ. 3,79,700 వద్ద ముగిస్తే, గురువారం ఏకంగా రూ.21 వేలకు పైగా పెరిగింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ లో మార్చి డెలివరీ కాంట్రాక్టులో ఫ్యూచర్స్ లో వెండి ధర నేడు ఒక్కరోజే రూ. 22,090 పెరిగి, రూ.4,07,456 వద్ద గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ఫిబ్రవరి డెలివరీ కాంట్రాక్టుకు బంగారం ఫ్యూచర్స్ పది గ్రాముల ధర కూడా రూ.14,586 పెరిగి, రూ.1,80,501కి చేరింది.

అంతర్జాతీయంలోనూ రికార్డు స్థాయిలో పరుగులు

ఔన్సు వెండి ధర మొదటిసారిగా 5,600 డాలర్ల మార్కును దాటేసింది. కమొడిటీ ఎక్స్ఛేంజీలో ఏప్రిల్ డెలివరీకి ఔన్సు ధర 5,626.8 డాలర్లు ఉంది. ఔన్సు వెండి ధర 119.51 డాలర్లకు చేరువైంది. అమెరికా డాలర్ విలువ పడిపోవడంతో వెండి ధర పెరిగిపోతోంది.

### కొనుగోలుదార్లు జర జాగ్రత్త

బంగారం, వెండి ధరలు రోజుల నుంచి నిమిషాల వ్యవధిలో మారిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆభరణాల విక్రయదారులు ధరలను మార్చివేస్తున్నారు. ఆన్ లైన్ ధరలను చూసినట్లయితే, బంగారం, వెండి పెరిగిన ధరల ఆధారంగా నగదును వసూలు చేస్తున్నారు. ధర తగ్గినపుడు కొంతమంది వ్యాపారులు తగ్గింపును చూపడం లేదని, ఉదయం విక్రయించిన ధర ఆధారంగానే విక్రయిస్తున్నామని చెబుతున్నారంటూ కొనుగోలుదారులు చెబుతున్నారు. 999 ప్యూరిటి బంగారం ధర 92% వెచ్చిస్తే, వచ్చేది 22 క్యారెట్ల బంగారం ధర. విక్రయదారులు చూపించే 24 క్యారెట్ల బంగారం ధరలో జీఎస్ టీ కలిపితే, మళ్లీ ఆభరణాన్ని విక్రయించేటపుడు బంగారంపై జీఎస్ టీను చూయించరాదు. ఆన్ లైన్ ధర కన్న తక్కువ ధరకు బంగారం ఇస్తే, జీఎస్ టీ కలపకుండా ధర చూపుతే, కొనుగోలు చేసినపుడు బిల్లు వేసేటపుడు 3% కలుపుతారు.



ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

ఈ కేసులో చిన్న చిన్న గ్యాప్స్ ను కూడా ఫిల్ చేస్తూ సీపీ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్ ముందుకు వెళ్తోంది. ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు విచారణ కస్టోడియల్ విచారణ ఆధారంగా కీలక సమాచారాన్ని సేకరించింది. ఇప్పటికే ట్యాపింగ్ బాధితులుగా ఉన్న మొత్తం 618 మందిని దాదాపు అందరి స్టేట్మెంట్ ను రికార్డ్ చేసిన సిట్ అధికారులు, ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ తర్వాత మరికొంతమందిని పిలిచి విచారిస్తున్నారు. ఎస్ఐబీ ఏఎస్పీ ఇచ్చిన ఫిర్యాదుతో : స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2024 మార్చి 10న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైంది. అప్పటి నుంచి ఈ కేసు అనేక కీలక మలుపులు తిరుగుతూ, అక్రమ నిఘాకు సంబంధించిన తీవ్రమైన ఆరోపణలను వెలుగులోకి తెచ్చింది. వీసీ సజ్జనార్ నాయకత్వంలో మరో సిట్ ఏర్పాటు చేసిన తర్వాత దర్యాప్తు మరింత వేగవంతమైంది. దీని తర్వాత సిట్ ఇటీవల ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్‌లను విచారించింది. వారి వాంగ్మూలాలను నమోదు చేయడంతో పాటు, విచారణ ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీశారు. అనేక వాంగ్మూలాల్లో కేసీఆర్ పేరు వెలుగులోకి రావడంతో, ఇప్పుడు ఆయనకు నోటీసులు జారీ చేయాలని సిట్ నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ పాత్ర గురించి ప్రస్తావించినట్లు ఆరోపణలు వచ్చాయి. భుజంగ రావు కూడా ప్రభాకర్ రావు నియామకం గురించి ప్రస్తావిస్తూ కేసీఆర్ పేరు చెప్పినట్లు సమాచారం. ఈ కేసులో పాలుపంచుకున్న సీనియర్ అధికారులు సంబంధిత కాలంలో మాజీ ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన ప్రగతి భవన్‌ను తరచుగా సందర్శించారని భుజంగ రావు తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈ వాంగ్మూలాలు, వాటికి మద్దతుగా లభించిన ఆధారాల ఆధారంగా సిట్ తన దర్యాప్తును ముందుకు తీసుకెళ్తుందని భావిస్తున్నారు. కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడంతో దర్యాప్తు కీలక దశలోకి ప్రవేశించింది. రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.

ఇటీవలే కేటీఆర్ ను లోతుగా విచారించిన సిట్ : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్ ను ఇటీవల ప్రత్యేక దర్యాప్తు బృందం లోతుగా విచారించింది. ఆయనను పలు అంశాలపై అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. పార్టీకి ఎలక్ట్రోరల్ బాండ్లు, విరాళాలు సమకూర్చిన వారిలో పలువురు వ్యాపారుల మొబైల్స్ నిఘాలో ఉన్నట్లుగా సిట్ కు ఆధారాలు లభించాయి. ఈ నేపథ్యంలోనే అధికారులు పలు ప్రశ్నలు అడిగినట్లుగా తెలిసింది. ఆయా ఫోన్ నెంబర్లతో ఉన్న జాబితాను కేటీఆర్ ముందు ఉంచి విచారించినట్లు సమాచారం. అలాగే ఫోన్ ట్యాపింగ్ ద్వారా తమను బెదిరించి బీఆర్ ఎస్ కు ఎలక్ట్రోరల్ బాండ్లు సమకూర్చే విధంగా చేశారంటూ కొంతమంది వ్యాపారులు ఇచ్చిన ఫిర్యాదులపై ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. వ్యాపారులు తమకు స్వచ్ఛందంగానే విరాళాలను ఇచ్చారని చెప్పినట్లు సమాచారం.

TGTEL/25/A1964 ఆకాంక్ష తెలుగు సంచలన దిన పత్రిక
శుక్రవారం- 30 - జనవరి - 2026

# సంపాదకీయం

## గణ రాజ్యమా గణతంత్రమా

భారత రాజ్యాంగం మన రిపబ్లిక్‌ను గణ రాజ్యంగా పేర్కొంది. భారత పౌరుల పాస్‌పోర్ట్‌లో కూడా గణరాజ్యం అనే ఉంటుంది. అయితే మన రిపబ్లిక్ డే (జనవరి 26)ను అధికారికంగా భారత గణతంత్ర దినోత్సవంగా పిలవడం ఆనవాయితీగా ఉంది. ఇదొక చిన్న వ్యత్యాసం మాత్రమేనని మీరు భావించవచ్చు. బహుశా, అజాగ్రత్త వల్ల సంభవించిన అనాలోచిత తప్పిదంగా మీరు ఉపేక్షిస్తుండవచ్చు. ఒక సూక్ష్మమైన తేడాగా మీరు పరిగణిస్తుండవచ్చు. మన ప్రజాస్వామ్య వర్తమానం, భవితవ్యం గురించి నేను హిందీలో రాసిన పుస్తకం శీర్షిక 'గణరాజ్య కా స్వధర్మ్'. ఆ శీర్షిక 'గణతంత్ర కా స్వధర్మ్'గా ఉండాలని ప్రచురణకర్త ప్రతిపాదించారు. అయితే నేను పెట్టిన శీర్షికను మార్చవద్దని గట్టిగా చెప్పినప్పుడు ఆయన అభిప్రాయాలు పైన ప్రస్తావితమయినట్టుగా ఉన్నాయని నాకు అర్థమయింది. ఇది చాలా చిన్న తేడాగా కనిపిస్తుండవచ్చు గానీ ఆ స్వల్ప భేదాన్ని లోతుగా శోధించవలసి ఉన్నది. ఎందుకంటే గణతంత్రం, గణరాజ్యం అనేవి రెండు విభిన్న భావనలు. ఆ రెండింటికీ ఆంగ్లంలో ఒకే ఒక్క పదం ఉన్నది. ఆ మాట 'రిపబ్లిక్'. బాగా సుపరిచితమైన, ఆధిపత్య భావన అయిన గణతంత్రం నుంచి గణరాజ్యం భావనను వేరు చేయవలసిన అవసరమున్నది. అలా వేరు చేసినప్పుడే గణరాజ్యం భావనలో ఉన్న విశిష్ట అర్థాలను విశదం చేసుకోగలుగుతాము. మరీ ముఖ్యంగా మన గణరాజ్యం భావన కోల్పోయిన ఆ అర్థాలను మనం తిరిగి సాధించుకోగలుగుతాము. తద్వారా ఇప్పుడు మన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోగలుగుతాము. భారత గణ రాజ్యాన్ని సమున్నతం చేసేందుకు ఇది అత్యవసరం.. నేడు వాడుకలో ఉన్న ఈ రెండు పదాలలో ఒకటి తప్పు అని నేను సూచించడం లేదు. ఈ రోజుల్లోని నాయకుల వలే కాకుండా మన రాజ్యాంగ నిర్మాతలు, మన రిపబ్లిక్ తొలి సంరక్షకులు తాము ఉపయోగించే పదాల విషయంలో చాలా జాగ్రత్తగా, వివేచనాయుతంగా ఉండేవారు. జనవరి 26ను గణరాజ్య దినోత్సవంగా కాకుండా గణతంత్ర దినోత్సవంగా వారు పిలవడానికి సహేతుకమైన కారణాలు ఉండివుంటాయి. ఆ రెండు పదాలలో ఒకటి రెండో దాని కంటే మరింత ప్రామాణికమైనదని నేను చెప్పడం లేదు. నిజానికి గణతంత్రం, గణరాజ్యం అనే పదాలు ఇటీవలి కాలానివి (19 లేదా 20వ శతాబ్దానివి)అని సంస్కృత భాషా కోవిదులు చెబుతుంటారు. పురాతన భారతదేశంలో రిపబ్లిక్‌లను 'గణరాజ్య' లేదా 'గణతంత్ర' అని కాకుండా 'గణ' లేదా 'సంఘ' అని మాత్రమే పిలిచేవారు. ఈ పదాలకు చారిత్రక వాస్తవాలు అయిన ప్రాచీన భారత 'గణాల'కు మధ్య ఒక ప్రత్యక్ష సంబంధమున్నదని నేను వాదించడం లేదు. ఆ పురాతన రాజకీయ నిర్మాణాలను ఆధునిక ప్రజాస్వామిక గణ రాజ్యాలతో పోల్చవద్దని చరిత్రకారులు హెచ్చరిస్తున్నారు. బుద్ధుని కాలంలోని వైశాలి, లిచ్ఛవీ గణ రాజ్యాలు వంశపారంపర్య కులీన పాలనా వ్యవస్థలే గానీ మనం అర్థం చేసుకునే ఆధునిక ప్రజాస్వామ్యాలు కానే కావు. చెప్పవచ్చినదేమిటంటే గణతంత్రం, గణరాజ్యం భావనల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించి, వాటి ప్రత్యేకతలను, అవి పురిగొల్పే భిన్న రాజకీయ సంభావ్యతలను అర్థం చేసుకుని, మన ప్రజాస్వామ్య వర్తమాన సమస్యలను అధిగమించేందుకు స్ఫూర్తి పొందాలి. గణతంత్రం అనేది ఒక రిపబ్లిక్‌కు ఉన్న ప్రతికూల, సంకుచిత అర్థాన్ని సూచిస్తుంది. రాజ్యాధిపతిగా ఉండే వ్యక్తి జన్మహక్కు ద్వారా నిర్ణయింపబడని ప్రభుత్వ వ్యవస్థ ఉన్న దేశం గణతంత్ర రాజ్యమని రాజనీతి శాస్త్ర పాఠ్యగ్రంథాలు మనకు చెబుతాయి. బ్రిటన్‌ను రాజు/ రాణి పరిపాలిస్తుంటారు. కనుక అది రిపబ్లిక్ కాదు. నేపాల్ రాచరికాన్ని రద్దు చేసింది. అది ఇప్పుడు ఒక రిపబ్లిక్. చాలా తక్కువగా ఉన్న నామమాత్ర రాచరికాలను మినహాయిస్తే ఇప్పుడు ప్రతి దేశమూ ఒక ప్రజాస్వామిక లేదా మరో తరహా రిపబ్లిక్‌గా ఉన్నది. గణతంత్రను కొన్నిసార్లు ఒక విశాల అర్థంలో వాడుతుంటారు. కేవలం రాచరికం లేకపోవడం అనే రాజకీయ వాస్తవాన్నే కాకుండా ప్రజా సార్వభౌమత్వ వ్యవస్థను సూచించేందుకు కూడా దాన్ని ఉపయోగిస్తారు. ప్రజా సార్వభౌమత్వానికి ప్రాతిపదిక అయిన ఎన్నికల ప్రజాస్వామ్య సంస్థాగత నిర్మాణాలను వివరించేందుకు గణతంత్ర భావనను ఉపయోగిస్తారు. ఈ విశాల అర్థంలో గణతంత్ర, లోక్‌తంత్ర లేదా ఎన్నికల ప్రజాస్వామ్యానికి ఒక పర్యాయపదం. అయితే ఇదొక అలంకారిక వ్యక్తీకరణగా మిగిలిపోతోంది. మన రాజకీయ భావనాశక్తి వికాసానికి దోహదం చేసేదిగా ఉండడం లేదు. గణతంత్రకు భిన్నంగా గణరాజ్యం మనలను ఒక రిపబ్లిక్ భావనలో ఉన్న సానుకూల, అభ్యుదయాత్మక భావాలు, ఆశయాలకు తీసుకువెళ్తుంది. ఈ ప్రకారం గణరాజ్యం ఒక సాధారణ రాజకీయ వ్యవస్థ. ఈ వ్యవస్థలో సంఘం అంటే కేవలం వ్యక్తుల సముదాయం కాదు, సమానుల సమాజం. తమ సమష్టి వ్యవహారాల నిర్వహణకు స్వంత నిబంధనలను, ఒక విశిష్ట ధర్మాన్ని రూపొందించుకునే సమానుల సమాజం. పౌర ధర్మాలను పెంపొందించడం ద్వారా అది ఆ విశిష్ట ధర్మాన్ని స్థిరపరుస్తుంది. పాలకులను జవాబుదారీగా చేయడం ద్వారా ప్రజలు సమష్టి సంకల్పంతో ఆ ధర్మాన్ని అమలుపరుస్తారు. ప్రజలు కేవలం అధికారానికి మూలం మాత్రమే కాదు, దాన్ని సక్రమంగా ఉపయోగించేలా నియంత్రించే, ప్రభావితం చేసే శక్తులు కూడా. పౌర ధర్మం, స్వపరిపాలన, ఏకపక్ష అధికారం నుంచి స్వేచ్ఛ సమానుల సమాజ లక్ష్యంగా ఉంటుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రజా సార్వభౌమాధికారమే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. యూరోపియన్ 'రిపబ్లికనిజం' సంప్రదాయాలు ప్రజా సార్వభౌమత్వానికి నిబద్ధమైనవి. ఇటీవలి సంవత్సరాలలో పాశ్చాత్య రాజనీతి చింతనలో ఒక మౌలిక మార్పు చోటుచేసుకున్నది. దీని ప్రకారం గణరాజ్యం అంటే రాజరికం లేకపోవడం

# సమ్మిళిత అభివృద్ధే ప్రజాస్వామ్యానికి రక్ష!




ఇండియా 1950 జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించినప్పుడు, ఈ దేశం ఒక ప్రజాస్వామ్యంగా దీర్ఘకాలం మనగలదా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. సామాజిక ఐక్యత ఉండి, ఆర్థికంగా కొంతైనా పురోగతి సాధించిన దేశాల్లోనే ప్రజాస్వామ్యం నిలిచి ఉంటుందని, భారత్‌లో ఆ లక్షణాలు లేవనే సూత్రీకరణలు అప్పట్లో వినవచ్చాయి. వాటిని వమ్ము చేస్తూ రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంగా ఇండియా తన విశిష్టతను నిలబెట్టుకుంటూ వస్తోంది. రెండో ప్రపంచ యుద్ధానంతరం ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో వలస పాలన నుంచి విముక్తమైన పలు దేశాలలో సైనిక తిరుగుబాట్లు జరిగి నియంతలు అధికారంలోకి వచ్చారు. కొన్ని దేశాలు అంతఃకలహాలలో మునిగితేలాయి. చివరికి అవి ముక్కలయ్యాయి. అలాంటి పరిస్థితుల్లో దారిద్ర్యం, తక్కువ అక్షరాస్యత, తీవ్రమైన సామాజిక అంతరాలు, దేశ విభజన మిగిల్చిన చేదు జ్ఞాపకాలతో స్వతంత్రమైన భారతదేశం ప్రజాస్వామ్య పంథాలో ఎంతకాలం సాగగలుగుతుందనే ప్రశ్నలు ఆనాడు మార్మోగాయి. పేదరికానికి, ప్రజాస్వామ్యానికి పొసగదనే సిద్ధాంతాలు అప్పట్లో వినవచ్చాయి. కానీ, ఇండియా తనదైన పంథాలో ముందుకు సాగింది. ఇండియా ప్రజాస్వామ్యాన్ని కాలదన్ని సైనిక పాలనకు పట్టం కట్టలేదు. భిన్నత్వంలో ఏకత్వానికి సహజంగా కట్టుబడింది కానీ, దానికోసం బలవంతంగా ప్రయత్నించలేదు. ఈ విధానాలను భారత్ ఎన్నాళ్లో సాగించలేదనీ భావించినవారున్నారు. కానీ, వారి అంచనా విఫలమైంది. భారత ప్రజానీకం చురుకైన భాగస్వాములుగా ప్రజాస్వామ్యాన్ని నిలబెడుతున్నారు.

### అస్థిరతకు తావు లేకుండా...

భారతదేశం రాజకీయంగా సుస్థిరతను సాధించడం అతి పెద్ద విజయం. భాష, ప్రాంతం, మతం, సాంస్కృతికంగా ఎంతో భిన్నత్వం ఉన్న ఇండియా బలప్రయోగంతో కాకుండా ఇచ్చిపుచ్చుకునే వైఖరితో ఏకత్వం సాధించింది. 1950ల్లో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సంఘర్షణలకు, ఉద్రిక్తతలకు తావులేని సమాఖ్య స్ఫూర్తిని ప్రతిబింబించింది. స్వాతంత్ర్యానంతరం అనేక దశాబ్దాల పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుబాట్లు, వేర్పాటువాద ధోరణులు ప్రబలినా రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య పంథాను ఇండియా విడనాడలేదు. సయోధ్య ద్వారా సిద్ధించిన ఐక్యతతో దేశం స్థిరంగా ముందుకు సాగుతోంది. వాస్తవానికి, భారత ప్రజాస్వామ్యం బృహత్తరమైంది. ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగుతోంది. రాజకీయాలలో సైనిక జోక్యం లేకపోవడం భారతదేశ విశిష్ట లక్షణం. దేశంలో తిరుగుబాట్లు సంభవించినా, పొరుగు దేశాలతో యుద్ధాలు జరిగినా పౌర పాలనే స్థిరంగా సాగింది. సరిహద్దు వివాదాలు, యుద్ధాలు, ఉగ్రదాడులు, స్థానికంగా తిరుగుబాట్లను ఎదుర్కొంటున్న దేశాల్లో అనేకం సుదీర్ఘ ఎమర్జెన్సీలోకో, సైనిక పాలనలోకో జారిపోయాయి. భారతదేశం ఆ ఊబిలో పడలేదు. అవసరమైనప్పుడు బలప్రయోగంతో అంతర్గత తిరుగుబాట్లను, ఉగ్రదాడులను అణచివేస్తూ భారత్ ప్రజాస్వామ్య పథంలోనే పయనిస్తోంది. భారత విదేశాంగ విధానం మరీ తటస్థంగా ఉంటుందని విమర్శలు వస్తుంటాయి. ఇండియా వాటిని లెక్కచేయకుండా తన దారిలో తాను నడుస్తోంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో అమెరికా వైపో, సోవియట్ వైపో పూర్తిగా మొగ్గలేదు. ప్రచ్ఛన్నయుద్ధం ముగిశాక అన్ని పక్షాలతో భాగస్వామ్యం నెరపుతోంది. భిన్న ధ్రువాలుగా చీలిపోతున్న ప్రస్తుత ప్రపంచంలో స్వతంత్ర పంథా అనుసరిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారతదేశ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండేది. 1950–1980ల మధ్య ఆర్థికాభివృద్ధి రేటు సాలీనా సగటున 3–3.5 శాతానికి మించలేదు. అయినా భారత్ ప్రజాతంత్ర రాజకీయ వ్యవస్థను కాపాడుకుంటూనే 1991లో ఆర్థిక సంస్కరణలు చేపట్టి వృద్ధి రేటును ముందుకు ఉరికించగలిగింది. 2005–21 మధ్య 41.5 కోట్లమంది భారతీయులు బహుముఖీన పేదరికం నుంచి బయటపడ్డారని ప్రపంచ బ్యాంకు తెలిపింది. నేడు విద్యావైద్యాలు జనాభాలో అత్యధికులకు అందుతున్నాయి. డిజిటల్ మౌలిక వసతులు విస్తరించి వివిధ రంగాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సేవలను నేరుగా ప్రజలకు అందిస్తున్నాయి. భారత్ ఇప్పుడు ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ. కొనుగోలు శక్తి పరంగా మూడో పెద్ద వ్యవస్థ. ఒకప్పుడు విదేశీ సాయం మీద ఆధారపడిన భారత్ నేడు తానే ఆఫ్రికా, ఆసియాలలోని పేద దేశాలకు ధన, వస్తురూపేణా సాయపడుతోంది. కొవిడ్ సమయంలో 90 దేశాలకు టీకాలు అందించింది. అవసరమైనప్పుడల్లా పేద దేశాలకు ఆహారం సమకూర్చింది. వర్ధమాన దేశాల మధ్య సహకార వృద్ధికి పాటుపడుతోంది. వాతావరణ ఫైనాన్స్, డిజిటల్ మౌలిక వసతుల కల్పనపై చర్చల్లో చురుకైన పాత్ర పోషిస్తోంది.

### ముందున్న సవాళ్లెన్నో!

అలాగని ఇండియాలో అంతా సవ్యంగా ఉందని, భవిష్యత్తుకు ఢోకా లేదని చెప్పడం సరికాదు. దేశంలో ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయి. విచ్ఛిన్నకర ధోరణులు, ప్రాంతీయ తత్వం, గుర్తింపు రాజకీయాలు, మతపరమైన చీలికలు సమసిపోలేదు. డిజిటలీకరణ వల్ల చిన్నచిన్న అవినీతి ఉదంతాలు తగ్గుముఖం పట్టినా, పైస్థాయిలో ఘరానా కుంభకోణాలు వెలుగు చూస్తున్నాయి. వాటిని నివారించాలంటే ఉన్నత స్థాయిలో జవాబుదారీతనం పెరగాలి. పేదరికం తగ్గినా అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, అన్ని ప్రాంతాల్లో సమతుల ప్రగతి ద్వారా ఈ అసమానతలను తొలగించాలి. సమ్మిళిత అభివృద్ధే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. అది సాకారం కావాలంటే– నైపుణ్యాలను, ఉపాధి అవకాశాలను బాగా విస్తరించాలి. ప్రాంతీయ సమతుల్య సాధనకు ప్రభుత్వాలు అగ్ర ప్రాధాన్యమివ్వాలి. ఆర్థిక, సాంకేతిక స్వావలంబనతో వ్యూహపరమైన స్వయంప్రతిపత్తిని నిలబెట్టుకోవాలి. గణతంత్ర రాజ్యంగా 77వ పడిలోకి అడుగుపెట్టిన భారతదేశం ఎన్ని సవాళ్లనైనా తట్టుకుని నిలిచే సత్తా తనకుందని నిరూపించడం మాత్రమే కాదు– చట్టబద్ధ పాలన, సమ్మిళిత అభివృద్ధి, వ్యూహపరంగా సాహసిక, సంయమన పంథాతో కొత్త యుగంలోకి దూసుకెళ్లాలి.

# టారిఫ్ వార్ నుంచి విశ్వగురు వరకూ.. ప్రపంచ గమనాన్ని మలుపు తిప్పుతున్న భారత్



కొలిమిలో కాలితేనే ఇనుము ఉక్కు అవుతుంది. అలాగే సమస్యలు చుట్టుముట్టినప్పుడే కొత్త అవకాశాలకు దారులు తెరుచుకుంటాయి. అమెరికా టారిఫ్ యుద్ధం కూడా భారత్‌కు సరిగ్గా అలాంటి అవకాశాలే ఇచ్చాయి.. అగ్రరాజ్యాల మధ్య చిక్కుకుని విలవిల్లాడిపోకుండా తట్టుకుని నిలబడినందుకే యూరప్ మార్కెట్ ఇప్పుడు భారత్‌కు తలుపులు తెరిచింది.

ఉద్యోగ భద్రతకు సరికొత్త మార్గం!

కరోనా సమయంలో అమెరికా, బ్రిటన్, కెనడా, ఈయూ వంటి అగ్రదేశాలు కూడా ఇతర దేశాలకు వ్యాక్సిన్ ఇవ్వ డానికి సిద్ధంగా లేని సమయంలో భారత్ చూపిన దాతృత్వానికి ప్రపంచం మొత్తం విశ్వగురుగా ప్రశంసించింది. టారిఫ్‌ల పేరిట ట్రంప్ చూపిస్తున్న తెంపరితనాన్ని సంయమనంతో ఎదుర్కొంటున్న తీరు ఇప్పుడు భారత్‌ను విశ్వ మిత్రగా మార్చనున్నది. 2026 ప్రారంభంలో భారత్ తీసుకుంటున్న దౌత్యపరమైన నిర్ణయాలు ప్రపంచ గమనాన్ని మార్చివేయబోతున్నాయి..

దావోస్ వేదికపై తెలంగాణ రైజింగ్

'బోర్డ్ ఆఫ్ పీస్'.. భారత్ కీలకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2026 జనవరిలో భారత్‌కు ఒక కీలక ఆహ్వానాన్ని పంపారు. గాజాలో శాంతి స్థాపన, పునర్నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన 'బోర్డ్ ఆఫ్ పీస్'లో సభ్యదేశంగా చేరాలని ప్రధాని మోడీని కోరారు. ఐక్యరాజ్యసమితి విఫలమైన చోట, భారత్ వంటి దేశాల మద్దతుతో ఒక కొత్త శాంతి యంత్రాంగాన్ని నిర్మించాలని ట్రంప్ భావిస్తున్నారు. ఇజ్రాయెల్‌తో ఎంత శక్తిమంతమైన సంబంధాలు ఉన్నాయో.. అలాగే అరబ్ దేశాలతో సమానమైన సంబంధాలు ఉన్న ఏకైక దేశం భారత్ కావడంతో మన ఉనికి ఈ బోర్డుకు కీలకంగా మారింది. ప్రపంచంలోని మెజారిటీ దేశాలను ఒప్పించే సత్తా కేవలం భారత్‌కు మాత్రమే ఉన్నదని అమెరికా నమ్ముతున్నది అందుకే రాజీ మార్గాలు వెతుకుతున్నది. టారిఫ్ రాయితీలు పూర్తిగా అందులో భాగమే.

గ్రామ స్వరాజ్యానికి ఆర్థిక స్వావలంబనే పునాది

18 ఏళ్లకు ఈయూ గ్రీన్‌సిగ్నల్..

యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ డీల్ కోసం భారత్ 2007 నుంచి ప్రయత్నాలు చేస్తున్నది. అయితే, భారత్ చమురు శుద్ధిలో ప్రపంచంలోనే నంబర్ వన్ కావడంతో ఈయూ తనకు తానే మన వద్దకు వచ్చింది. భారత్‌తో ఫ్రీ ట్రేడ్‌కు సిద్ధమైంది. దీనివల్ల రష్యా ఆయిల్ నేరుగా భారత్ టూ యూరప్‌కు ఎగుమతి అవుతుంది. యూరప్‌లోని 27 దేశాలతో భారత్ సన్నిహిత సంబంధాలు పెంపొందించుకునే అవకాశం లభిస్తుంది. ఇప్పటికే జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలు చైనాపై ఆధారపడటం తగ్గించి, భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయి. అమెరికా సుంకాల వల్ల ఏర్పడిన లోటును ఈయూ పూడ్చనున్నది. దీనివల్ల అమెరికాని ఎదిరించి ఇండియా మార్కెట్ డైవర్సి ఫికేషన్ తీసుకురాబోతున్నది. పైగా చైనా ప్లస్ వన్‌గా (చైనాకు ప్రత్యామ్నాయం) ఈయూ మనదేశాన్ని ఎంచు కున్నది. భారత్ చొరవతోనే ఆఫ్రికా సమాఖ్యకు జీ–20లో శాశ్వత సభ్యత్వం లభించింది. నేడు ఆఫ్రికా ఖండం మొత్తం భారత్‌ను తమ 'పెద్దన్న'గా, తమ సమస్యలను ప్రపంచ వేదికపై వినిపించే గొంతుకగా చూస్తోంది.

వ్యాయామంలోనూ.. అవగాహన ముఖ్యం!

టారిఫ్ తగ్గింపు.. వ్యూహాత్మక గెలుపే!

ఏడాదిగా అమెరికా భారత్‌పై విధిస్తున్న టారిఫ్‌ల విషయంలో ఒక ఆసక్తికరమైన మార్పు చోటుచేసుకుంది. భారత్, రష్యా నుంచి చమురు దిగుమతులను కొంతమేర (1.7మిలియన్ బారెళ్ల నుంచి 1.2 మిలియన్ బారెళ్లు) తగ్గించుకోవడంతో.. దానికి ప్రతిఫలంగా టారిఫ్‌లను 25% తగ్గిస్తామని అమెరికా ట్రెజరీ సెక్రటరీ (ఆర్థిక మంత్రి) స్కాట్ బెసెంట్ ప్రకటన చేశారు. ఇది ఇప్పటికీ అమల్లోకి రాలేదు కానీ, భారత్ మాత్రం దీనిని 12.5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేస్తున్నది. ఏ దేశానికి 15 శాతానికి లోపు సుంకాలు ఉండరాదని ట్రంప్ గట్టి పట్టుదలతో ఉన్నారు. రెండు దేశాల దౌత్య చర్చల్లో టారిఫ్‌ను అతి త్వరలో 16 శాతంగా నిర్ణయించే అవకాశాలు లేకపోలేదని ఊహా గానాలు వస్తున్నాయి. నిజానికి ట్రంప్ రాకముందు ఈ సుంకాలు 8 నుంచి 10 శాతం మధ్యలో ఉండేవి. మొత్తానికి స్కాట్ ప్రకటన భారత్ ఆర్థిక దౌత్యానికి దక్కిన విజయం. అగ్రరాజ్యం తన వాణిజ్య విధానాలను మన కోసం సవరించుకోవడం భారత్‌కు పెరుగుతున్న ఆర్థిక శక్తికి నిదర్శనం.

### రష్యాతో నమ్మకమైన భాగస్వామ్యం..

రష్యా తన అత్యంత అధునాతన ఐదో తరం యుద్ధ విమానం సుఖోయ్-57తో పాటు పౌర విమానం సుఖోయ్-100ను భారత్‌లో తయారు చేసేందుకు సిద్ధంగా ఉంది. రష్యా కేవలం విమానాలను మాత్రమే విక్రయించడం లేదు, పూర్తిస్థాయి సాంకేతిక బదిలీ చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నది. గతంలో రష్యా విమానాలను చైనా 'రివర్స్ ఇంజినీరింగ్' చేసి కాపీ కొట్టింది. రష్యా నుంచి కొనుగోలు చేసిన సుఖోయ్-57 యుద్ధ విమానాలను పూర్తిగా విడదీసి అందులోని టెక్నాలజీని రివర్స్ ఇంజనీరింగ్ చేసి జే–11 విమానాలను తయారు చేయడమే కాకుండా ఇతర దేశాలకు విక్రయి స్తున్నది. కానీ భారత్ గత 60 ఏళ్లుగా మేధో సంపత్తిని గౌరవిస్తూ నమ్మకమైన భాగస్వామిగా నిలిచింది. అందుకే రష్యా తన అత్యున్నత సాంకేతికతను సోర్స్ కోడ్ సైతం భారత్‌కు ఇచ్చేందుకు వెనుకాడటం లేదు..

రష్యా, అమెరికా మధ్యలో భారత్!

రష్యా సుఖోయ్-57, అమెరికా ఎఫ్–35 కొనుగోలుపై ఒత్తిళ్లు తెచ్చినా భారత్ వాటిని పక్కనపెట్టి ఫ్రాన్స్ తయారీ రాఫెల్‌కే ప్రాధాన్యం ఇచ్చింది. ఎఫ్–35 వాడాలంటే అమెరికా అనుమతి అవసరం. అదే సమయంలో రష్యా పూర్తి సాంకేతిక పరిజ్ఞానం బదిలీతో సుఖోయ్-57 ఇస్తామని ముందుకొచ్చినా.. సుఖోయ్-57 నాణ్యత రాఫెల్‌తో పోల్చితే తక్కువగా ఉండటం ప్రధాన కారణాలు.. ఇలా రెండు అగ్రదేశాలు ఒకే సమయంలో ఒత్తిళ్లు తెచ్చినా.. భారత్ తన దేశీయ అవ సరాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అయితే భవిష్యత్తులో సొంతంగా అభివృద్ధి చేస్తున్న ఐదో తరం అడ్వాన్స్డ్ మీడియం కాంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టుకు రష్యా సాంకేతిక సహకారం తీసుకునే అవకాశాన్ని పరిశీలించనుంది.

### బ్రిక్స్.. గ్లోబల్ సౌత్ నాయకత్వం

2026లో భారత్ బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తున్నది. కేవలం ధనిక దేశాల వేదికలైన జీ–7 వంటి వాటికే పరిమితం కాకుండా.. ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల దక్షిణ ప్రపంచ దేశాల సమస్యలను భారత్ ప్రపంచ వేదికలపై ఎలుగెత్తి చాటుతున్నది. వ్యాక్సిన్ మైత్రి నుండి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు అందిస్తున్న సహకారం భారత్‌ను విశ్వ మిత్రగా నిలబెడుతున్నది.

# సింగరేణి హామీలకు పాతర

ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి రెండేండ్లు పూర్తయింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఆరు గ్యారెంటీలలో భాగంగా కార్మిక వర్గానికి ప్రత్యేకంగా సింగరేణికి అనేక హామీలను ఇచ్చారు. రెండేండ్ల పరిపాలనను పరిశీలిస్తే ఓట్లకోసం ఇచ్చిన హామీలు వేరు, గద్దెనెక్కాక అమలు వేరు అన్నట్టుగా అమలుకాని హామీలు ఇచ్చి పరిపాలనలో అమలుకు చోటే లేదన్నట్టుగా స్పష్టమవుతున్నది. ఎన్నికల ప్రణాళికలో ఆరు గ్యారంటీల పేరున సింగరేణికి ఇచ్చిన హామీలు, అవి అటకెక్కిన తీరును పరిశీలిద్దాం. అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ హామీలు ఇలా ఉన్నాయి. సింగరేణి ప్రైవేటీకరణకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోం, సింగరేణి నిర్వహణలో రాజకీయ జోక్యాన్ని తగ్గిస్తాం, సింగరేణి కాలనీలో ఆధునిక విద్యాలయాలను ఏర్పాటు చేస్తాం, కార్మిక సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు పటిష్ట చర్యలు చేపడతాం, కారుణ్య నియామకాలను సరళీకృతం చేస్తాం, కార్మికుల వేతనాలు, నిర్ణీత సమయంలో సవరించి చెల్లిస్తాం అని పేర్కొన్నారు. కానీ హామీలకు పూర్తి విరుద్ధంగా కాంగ్రెస్ పాలన సాగుతున్నది. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమైంది. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం 286 బొగ్గుగనుల అమ్మకాలకు పూనుకున్నది. ఇందులో భాగంగా సింగరేణికి చెందిన కోయగూడెం, సత్తుపల్లి, శ్రావణిపల్లి, కల్యాణిఖని గనులను అమ్మకానికి పెట్టేందుకు చర్యలు చేపట్టింది. బొగ్గు గనుల అమ్మకానికి పెట్టిన వేలం పాటలలో పాల్గొనకుండా ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం దూరంగా ఉన్నది. నాలుగు గనుల అమ్మకానికి వ్యతిరేకంగా 2021 డిసెంబర్ 9 నుంచి కార్మిక సంఘాల ఐక్య జేఏసీ ఆధ్వర్యంలో 72 గంటలపాటు సమ్మె జరిగింది. ఆనాటి సమ్మెలో అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి మొత్తం 42 గనులలో 24 భూగర్భ, 18 ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయి. ఈ రెండేండ్ల కాలంలో గనుల సంఖ్య 32కు తగ్గిపోయింది. నష్టాల్లో



ఉన్నాయంటూ మిగిలిన పదింటిని మూసివేశారు. పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న ఐదేండ్లలో 10 గనులు మూతపడతాయని సంస్థ చైర్మన్ ఎన్ బలరాం ఇది వరకే ప్రకటించారు. 27 ఏండ్లుగా వేల కోట్ల రూపాయల లాభాలతో కార్మికులు సంస్థను నడిపిస్తున్నప్పటికీ కొత్తబావులకు అనుమతి తేవడానికి ప్రభుత్వం ప్రయత్నించలేదు. నేడు సింగరేణికి కన్నతల్లి లాంటి ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, కొత్తగూడెం, రామగుండం, మందమర్రి ఏరియాలు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొన్నది. సింగరేణిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణకు అనుమతించబోమని మ్యానిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్.. దేశవ్యాప్తంగా బొగ్గుగనుల వేలం వేయడానికి మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్యల బాటలోనే గనుల ప్రైవేటీకరణకు ఆదేశాలు ఇచ్చింది. ఇది సంస్థ మనుగడకు ఉరితాడు లాంటిది. కాంగ్రెస్ రెండో గ్యారెంటీగా సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని తగ్గిస్తామన్న హామీకి పూర్తి విరుద్ధంగా రాజకీయ జోక్యం మరింతగా పెరిగింది. రోజువారీ కంపెనీ నిర్వహణలోనూ మంత్రులు, ఆ పార్టీ నేతల జోక్యం పెరిగింది. సింగరేణి సంస్థను కార్మిక వర్గం కష్టపడి లాభాల బాటలో నడుపుతూ గత 27 ఏండ్ల నుంచి బోనస్ చెల్లిస్తున్నది. గతంలో సింగరేణి బోనస్‌పై ముఖ్యమంత్రులు ప్రకటన మాత్రమే చేసేవారు. కానీ 2025 నవంబర్‌లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బోనస్ ప్రకటన కార్యక్రమాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ ఈవెంట్‌లాగా ఏర్పాటు చేసింది. రాజకీయ జోక్యాన్ని లేకుండా చేస్తామన్న హామీ మరిచి చిన్న విషయాలలోనూ జోక్యం చేసుకునేలా సింగరేణిని రాజకీయ నిలయంగా మార్చుకున్నది. హస్తం పార్టీ మూడో హామీగా సింగరేణి కాలనీల్లో ఆధునిక విద్యాలయాలను ఏర్పాటు చేస్తామన్నది. దీనిపై ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఈ రెండేండ్ల కాలంలో పాఠశాలలు ఏర్పాటు చేయలేదు, ఉపాధ్యాయ పోస్టులు కూడా భర్తీ చేయలేదు. వసతి గృహాల భవనాలు లేకపోవడంతో పాఠశాలలు మూతపడే పరిస్థితి నెలకొన్నది. ఆధునిక విద్యాలయాలుగా తీర్చిదిద్దడం అటుంచితే ఉన్న పాఠశాలలు మూతపడకుండా కాపాడలేని స్థితిలో రెండేండ్లుగా కాంగ్రెస్ పాలన నడుస్తున్నది. నాలుగో హామీ అయిన కార్మిక సంక్షేమం, భద్రత, అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టిందేమీ లేకపోగా బొగ్గు గనుల్లో కనీస రక్షణ చర్యలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలు పెరిగాయి. మందమర్రి, శ్రీరాంపూర్, భూపాలపల్లి, గోదావరిఖనిలో ప్రమాదాలు పెర కార్మికుల మరణాలు ఇందుకు ఉదాహరణలు. సింగరేణి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయల నిధులను తీసుకోవడమే తప్ప సింగరేణి ప్రాంతంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఐదో గ్యారంటీగా కారుణ్య నియామకాలను సరళతరం చేస్తామని

# మీరు ఫాస్టాగ్ వాడుతున్నారా
# ఫిబ్రవరి 1 నుంచి కీలక మార్పులు




కొత్త నియమాలు ఫాస్ట్‌ట్యాగ్‌లను కొనుగోలు చేయడం, ఉపయోగించడం ప్రక్రియను గతంలో కంటే వేగంగా, సులభతరం చేస్తాయి. ఇప్పుడు ట్యాగ్‌ను అందుకున్న వెంటనే ఉపయోగించవచ్చు. పదే పదే పత్రాలను అప్‌లోడ్ చేయాల్సిన అవసరం ఉండదు లేదా బ్యాంకు లేదా .. భారతదేశంలో ఫాస్ట్‌ట్యాగ్ వ్యవస్థను సరళీకృతం చేయడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) ఒక ప్రధాన నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 1, 2026 నుండి కార్లు, జీపులు, వ్యాన్‌ల కోసం జారీ చేసిన కొత్త ఫాస్ట్‌ట్యాగ్‌లపై నో యువర్ వెహికల్ (ఖ్ఎ) వెరిఫికేషన్ ప్రక్రియ వర్తించదని ప్రభుత్వం ప్రకటించింది. ఫాస్ట్‌ట్యాగ్‌ల జారీ, వాడకంలో జాప్యాలను తగ్గించడం, పదే పదే పత్రాలను అడిగే ఇబ్బంది, వినియోగదారుల ఫిర్యాదులను తగ్గించడం ఈ మార్పు ఉద్దేశ్యం. ఇప్పటివరకు ఫాస్ట్‌ట్యాగ్ జారీ తర్వాత వాహన ధృవీకరణ కోసం అవసరం. ఈ ప్రక్రియలో చెల్లుబాటు అయ్యే పత్రాలు ఉన్నప్పటికీ, చాలాసార్లు డ్రైవర్లు =జని పదే పదే అప్‌లోడ్ చేయడం, ఫోటోలను పంపడం, ట్యాగ్‌ను తిరిగి ధృవీకరించడం జరిగింది. ఈ ఆలస్యం అయిన ఫాస్ట్‌ట్యాగ్ యాక్టివేషన్, వినియోగదారులు అనవసరమైన ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఈ బాధ్యతను పూర్తిగా బ్యాంకులకు బదిలీ చేసింది. ఫాస్ట్ ట్యాగ్ జారీ చేసే ముందు బ్యాంకులు ఇప్పుడు వాహనానికి సంబంధించిన అంతా సమాచారాన్ని ధృవీకరిస్తాయి. వాహన ధృవీకరణ వాహన్ డేటాబేస్ ద్వారా జరుగుతుంది. సమాచారం అందుబాటులో లేకపోతే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (RC) ఆధారంగా ధృవీకరణ పూర్తవుతుంది. ట్యాగ్ సక్రియం అయిన తర్వాత ప్రత్యేక ప్రక్రియ అవసరం లేదని దీని అర్థం. ట్యాగ్ సరైన వాహనంతో అనుబంధించిందని, తప్పుడు లేదా నకిలీ ట్యాగ్‌లు ఉపయోగించబడటం లేదని నిర్ధారించుకోవడానికి ఖీూఉఖుస్త్ర వ్యవస్థలో నో యువర్ వెహికల్ (ఖ్ఎ) ఒక అదనపు ధృవీకరణ దశ. అయితే ఆచరణలో ఈ ప్రక్రియ తరచుగా ఆలస్యం, సాంకేతిక లోపాలకు కారణమవుతుంది. దీని వలన చీనూ× దానిని తొలగించాలని నిర్ణయించుకుంది.కొత్త నిబంధనలలో ఏమి మారిం ఫిబ్రవరి 1, 2026 తర్వాత కొత్త కారు ఖీూఉఖుస్త్రం పై ఖ్ఎ తప్పనిసరి కాదు. ట్యాగ్ జారీకి ముందే అవసరమైన అన్ని తనిఖీలు పూర్తవుతాయి. గతంలో జారీ చేసిన ఖీూఉఖుస్త్ర హోల్డర్లు ఇకపై సాధారణ ఖ్ఎ తనిఖీలు చేయించుకోవాల్సిన అవసరం లేదు. ట్యాగ్?లు తప్పుడు వాహనానికి లింక్ చేయడం, దుర్వినియోగం, వదులుగా ఉన్న ట్యాగ్?లు లేదా తప్పుగా జారీ చేసిన ఖీూఉఖుస్త్రం వంటి నిర్దిష్ట ఫిర్యాదులు తలెత్తిన సందర్భాలలో మాత్రమే తిరిగి తనిఖీలు నిర్వహిస్తాయి.సాధారణ డ్రైవర్లకు దీని ప్రయోజనం ఏమిటి కొత్త నియమాలు ఫాస్ట్‌ట్యాగ్ లను కొనుగోలు చేయడం, ఉపయోగించడం ప్రక్రియను గతంలో కంటే వేగంగా, సులభతరం చేస్తాయి. ఇప్పుడు ట్యాగ్ ను అందుకున్న వెంటనే ఉపయోగించవచ్చు. పదే పదే పత్రాలను అప్ లోడ్ చేయాల్సిన అవసరం ఉండదు లేదా బ్యాంకు లేదా కస్టమర్ కేర్ ను సందర్శించాల్సిన అవసరం ఉండదు. అనవసరమైన ఇబ్బందులను తొలగిస్తూ ఫిర్యాదు ఆధారిత కేసులలో మాత్రమే అదనపు ధృవీకరణ జరుగుతుందిల

## ఇక ఏటీఎంలలో 10,20,50 రూపాయల నోట్లు..
## అక్కడ ట్రయల్ ప్రారంభం



ప్రజలు తమ పెద్ద నోట్లను చిన్న నోట్లతో సులభంగా మార్చుకునేలా యంత్రాలను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ఖు× పెరుగుతున్న యుగంలో కూడా చిన్న దుకాణదారులు, ప్రయాణికులు, వీధి వ్యాపారులు, రోజువారీ కూలీ కార్మికులు సహా చాలా మంది.. నేడు యూపీఐ వాడకం వేగంగా పెరుగుతున్నప్పటికీ, మార్పు సమస్య ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం చిన్న కరెన్సీ నోట్ల లభ్యతను పెంచడానికి సన్నాహాలు చేస్తోంది. తరచుగా మనం టీ కోసం బయటకు వెళ్ళినప్పుడు, ఆటో లేదా బస్సు ఛార్జీలకు చెల్లించినప్పుడు లేదా స్థానిక మార్కెట్లో షాపింగ్ చేసినప్పుడు, చిల్లర లేకపోవడం వల్ల మనం నిరాశ చెందుతాము. అయితే ప్రభుత్వ కొత్త ప్రణాళిక అనేక సమస్యలను తగ్గిస్తుంది. మీరు నుండి చిన్న నోట్లను కూడా ఉపసంహరించుకోగలుగుతారు.

**చిన్న నోట్లు అందుబాటులో..**

రోజువారీ నగదు లావాదేవీలపై ఆధారపడిన రూ.10, రూ.20, రూ.50 నోట్లు అవసరమయ్యే ప్రజలకు చిన్న కరెన్సీ నోట్లను సులభంగా పొందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించింది. ముంబైలో అలాంటి ఒక పైలట్ ప్రాజెక్టును నిర్వహిస్తున్నారు. అక్కడ చిన్న కరెన్సీ నోట్ల లభ్యతను పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆసుపత్రులు, బస్ డిపోలు, రైల్వే స్టేషన్లు, స్థానిక మార్కెట్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, కార్యాలయాలు వంటి ప్రజలకు అత్యంత నగదు అవసరమయ్యే రద్దీ ఉన్న ప్రాంతాలలో ఈ కొత్త ూవీ యంత్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ కొత్త ూవీ యంత్రాలు రూ.100, రూ.500 నోట్లను, అలాగే చిన్న రూ.10, రూ.20, రూ.50 నోట్లను అందిస్తాయి.

**పెద్ద నోట్లను చిన్న నోట్లతో మార్చుకునే సౌకర్యం:**

ప్రజలు తమ పెద్ద నోట్లను చిన్న నోట్లతో సులభంగా మార్చుకునేలా యంత్రాలను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. ఈ పెరుగుతున్న యుగంలో కూడా చిన్న దుకాణదారులు, ప్రయాణికులు, వీధి వ్యాపారులు, రోజువారీ కూలీ కార్మికులు సహా చాలా మంది ఇప్పటికీ రోజువారీ లావాదేవీల కోసం నగదును ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం చిన్న కరెన్సీ నోట్ల కోసం ూవీ యంత్రాలను ముంబైలో ప్రయోగాత్మకంగా ఉపయోగిస్తున్నారు. విజయవంతమై ఆమోదం పొందితే, అవి దేశవ్యాప్తంగా అమలు చేయనున్నారు.

## మార్కెట్లకు ఈయూ జోష్



తీవ్ర ఒడిదుడుకుల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. భారత్-యూరోపియన్?యూనియన్ మధ్య ఎన్నో ఏండ్ల నుంచి పెండింగ్ లో ఉంటూ వస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు కుదిరిన నేపథ్యంలో మంగళవారం మదుపరులు పెట్టుబడులకు ఆసక్తి కనబర్చారు. ముంబై, జనవరి 27: తీవ్ర ఒడిదుడుకుల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య ఎన్నో ఏండ్ల నుంచి పెండింగ్ లో ఉంటూ వస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు కుదిరిన నేపథ్యంలో మంగళవారం మదుపరులు పెట్టుబడులకు ఆసక్తి కనబర్చారు. నిజానికి ఉదయం ఆరంభంలో అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకే పెద్దపీట వేశారు.

# అజిత్ పవార్ ఆస్తుల విలువ ఎంతో తెలుసా రూ.21 కోట్ల అప్పు

మహారాష్ట్రలోని అత్యంత ధనవంతులైన నాయకులలో ఒకరైన ఎన్?సిపి నాయకుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం మహారాష్ట్రలోని బారామతిలో ల్యాండ్ అవుతుండగా విమానం కూలిపోయింది. దివంగత అజిత్ పవర్ అత్యధిక సార్లు మహారాష్ట్ర డిప్యూటీ సిఎంగా.. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఇక లేరు. బుధవారం నాడు జరిగిన విమాన ప్రమాదంలో ఆయన మరణించారు. ఆయనకు 66 ఏళ్లు. ఆయన విమానం మహారాష్ట్రలోని బారామతి సమీపంలో కూలిపోయింది. ఆరుసార్లు ఉప ముఖ్యమంత్రిగా ఎన్నికైన అజిత్ పవార్.. మహారాష్ట్రలోని అత్యంత ధనిక రాజకీయ నాయకులలో ఒకరి. ఆయన నికర విలువ ప్రకారం.. ఆయనకు రూ.124 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి.మహారాష్ట్రలోని అత్యంత ధనవంతులైన నాయకులలో ఒకరైన ఎన్?సిపి నాయకుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం మహారాష్ట్రలోని బారామతిలో ల్యాండ్ అవుతుండగా విమానం కూలిపోయింది. దివంగత అజిత్ పవర్ అత్యధిక సార్లు మహారాష్ట్ర డిప్యూటీ సిఎంగా పనిచేసిన రికార్డును కలిగి ఉన్నారు. 2024 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన ఎన్నికల సంఘం ముందు అఫిడవిట్?లో తన ఆస్తులను వెల్లడించారు. ఎన్నికల అఫిడవిట్ ను ఉటంకిస్తూ ఇచ్చిన సమాచారం ప్రకారం.. 12వ తరగతి వరకు చదువుకున్న అజిత్ పవార్ నికర ఆస్తుల విలువ దాదాపు రూ.124 కోట్లు. అయితే ఆయన అప్పులు రూ.21.39 కోట్లుగా ప్రకటించారు.

**బ్యాంకు డిపాజిట్ల నుండి పోస్టల్ సేవింగ్స్ వరకు..**

ఎన్నికల కమిషన్ కు సమర్పించిన అఫిడవిట్‌లో పంచుకున్న



సమాచారాన్ని పరిశీలిస్తే, అతని కుటుంబం వద్ద మొత్తం రూ. 14.12 లక్షల నగదు ఉండగా, వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ. 6.81 కోట్లకు పైగా డిపాజిట్లు ఉన్నాయి. అజిత్ పవార్ బ్యాంకు డిపాజిట్లు మాత్రమే దాదాపు రూ. 3 కోట్లు. అతని భార్య సునేత్రా పవార్ ఖాతాల్లో కూడా ఇలాంటి మొత్తం ఉంది. దీనితో పాటు అతను చీూ, పోస్టల్ సేవింగ్స్ ఖాతాలలో రూ. 1.52 కోట్లు జమ చేశాడు. ప్రత్యేకత ఏమిటంటే అతని పేరు మీద లేదా అతని కుటుంబ సభ్యుల పేరు మీద లేదా ఇతర బీమా పాలసీలు లేవు.

# రూ.79తో JioHotstar
# నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్.. ప్రయోజనాలు ఇవే




జియో హాట్‌స్టార్ మొబైల్ ప్లాన్ తమ మొబైల్ పరికరాల్లో ప్రత్యేకంగా కంటెంట్‌ను చూడటానికి ఇష్టపడే వినియోగదారుల కోసం. దీని ధర నెలకు రూ.79. ఇది ప్లాట్‌ఫామ్ అత్యంత సరసమైన ఎంపికగా నిలిచింది. ఈ ప్లాన్ ఒకేసారి ఒక మొబైల్ పరికరంలో మాత్రమే స్ట్రీమింగ్‌ను అనుమతిస్తుంది. వీడియో నాణ్యత జియో హాట్‌స్టార్ కొత్త వినియోగదారుల కోసం దాని సబ్‌స్క్రిప్షన్ నిర్మాణంలో ఒక పెద్ద మార్పు చేసింది. ఇప్పుడు మొబైల్, సూపర్, ప్రీమియం అనే మూడు విభాగాలలో నెలవారీ ప్లాన్‌లను అందిస్తోంది. ప్లాట్?ఫామ్‌ను మరింత సరసమైనదిగా చేయడానికి, వినియోగదారుల మారుతున్న వీక్షణ అలవాట్లను సర్దుబాటు చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ముఖ్యంగా స్మార్ట్ టీవీలు, పెద్ద స్క్రీన్‌లలో పెరుగుతున్న వీక్షకుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని జియో హాట్‌స్టార్ ఇప్పుడు నెలవారీ ప్లాన్‌ను ఎంచుకునే ఎంపికను ప్రవేశపెట్టింది. కొత్త నెలవారీ ప్లాన్?లు జనవరి 28 నుండి అమలులోకి వస్తాయి. ఇప్పటికే ఉన్న త్రైమాసిక, వార్షిక ప్లాన్ లతో పాటు అందుబాటులో ఉంటాయి.

**జియో హాట్‌స్టార్ మొబైల్ ప్లాన్‌లు**

జియో హాట్‌స్టార్ మొబైల్ ప్లాన్ తమ మొబైల్ పరికరాల్లో ప్రత్యేకంగా కంటెంట్‌ను చూడటానికి ఇష్టపడే వినియోగదారుల కోసం. దీని ధర నెలకు రూ.79. ఇది ప్లాట్?ఫామ్ అత్యంత సరసమైన ఎంపికగా నిలిచింది. ఈ ప్లాన్ ఒకేసారి ఒక మొబైల్ పరికరంలో మాత్రమే స్ట్రీమింగ్‌ను అనుమతిస్తుంది. వీడియో నాణ్యత 720జూ ఎణ కి పరిమితం చేసింది. అయితే ఇందులో హాలీవుడ్ కంటెంట్ ఉండదు. వినియోగదారులు హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌లను చూడటానికి ఇష్టపడితే వారు నెలకు రూ.49 కు ప్రత్యేక యాడ్-ఆన్?ను కొనుగోలు చేయాలి. ఈ ప్లాన్ పూర్తిగా ప్రకటనలకు మద్దతు ఇస్తుంది. త్రైమాసిక మొబైల్ ప్లాన్ రూ.149కు, వార్షిక ప్లాన్ రూ.499 కు అందుబాటులో ఉంది.

జియో హాట్ స్టార్ సూపర్ ప్లాన్ తమ మొబైల్‌తో పాటు ల్యాప్‌టాప్, టాబ్లెట్ లేదా స్మార్ట్ టీవీలో కంటెంట్‌ను చూడాలనుకునే వారి కోసం రూపొందించారు. దీని నెలవారీ ధర రూ.149, ఇది రెండు పరికరాల్లో ఒకేసారి స్ట్రీమింగ్ సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ ప్లాన్ 1080జూ ఖీఎణ రిజల్యూషన్‌కు మద్దతు ఇస్తుంది. ఇది పెద్ద స్క్రీన్‌లపై వీక్షణ అనుభవాన్ని మరింత మెరుగ్గా చేస్తుంది. సూపర్ ప్లాన్ జియో హాట్‌స్టార్ మొత్తం కంటెంట్ లైబ్రరీని అందిస్తుంది. ఇందులో బేస్ ప్యాక్‌లో హాలీవుడ్ కంటెంట్ కూడా ఉంది. అయితే ఈ ప్లాన్ కూడా ప్రకటనలకు మద్దతు ఇస్తుంది. సూపర్ ప్లాన్ త్రైమాసిక సబ్‌స్క్రిప్షన్ రూ. 349కి, వార్షిక ప్లాన్ రూ. 1,099కి అందుబాటులో ఉంది.

**జియో హాట్‌స్టార్ ప్రీమియం ప్లాన్:**

ప్రీమియం ప్లాన్ జియోహాట్ స్టార్ అత్యంత ఖరీదైన, ఫీచర్-రిచ్ సబ్‌స్క్రిప్షన్. ఇది ప్రత్యేకంగా కుటుంబ వినియోగదారులు, పెద్ద స్క్రీన్‌పై అధిక-నాణ్యత కంటెంట్‌ను ఆస్వాదించే వారి కోసం రూపొందించారు. దీని ధర నెలకు రూ.299. త్రైమాసిక, వార్షిక ప్లాన్‌లు వరుసగా రూ.699, రూ.2,199కి అందుబాటులో ఉన్నాయి. ఈ ప్లాన్ ఒకేసారి నాలుగు పరికరాల్లో స్ట్రీమింగ్‌ను అనుమతిస్తుంది. డాల్బీ విజన్ మద్దతుతో కంటెంట్‌ను 4ఖ రిజల్యూషన్‌లో వీక్షించవచ్చు. హాలీవుడ్ కంటెంట్ ఇప్పటికే చేర్చబడినప్పటికీ, ప్రీమియం ప్లాన్ లైవ్ స్పోర్ట్స్, లైవ్ షోలు మినహా అన్ని కంటెంట్‌కు ప్రకటన-రహిత ప్రాప్యతను అందిస్తుంది. మీరు మీ మొబైల్ పరికరంలో మాత్రమే కంటెంట్‌ను చూస్తూ, తక్కువ ధరకు కంటెంట్‌ను ఆస్వాదించాలనుకుంటే మొబైల్ ప్లాన్ మీకు సరైనది. అదే సమయంలో మొబైల్, టీవీ రెండింటిలోనూ నాణ్యతలో కంటెంట్?ను చూసే వారికి సూపర్ ప్లాన్ సమతుల్య ఎంపికగా ఉంటుంది. మీరు 4ఖ నాణ్యతతో కూడిన ఎక్కువ పరికరాల్లో చూస్తే ప్రకటన-రహిత అనుభవాన్ని కోరుకుంటే ప్రీమియం ప్లాన్ ఉత్తమ ఎంపిక.

# భారత్ యూరప్ కీలక ఒప్పందంతో..
# మన తెలంగాణ, ఏపీకి కలిగే ప్రయోజనాలు ఇవే



భారత్‌యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(FTA) విజయవంతంగా ముగిసింది. ఇది భారత్ ఎగుమతులను 64 లక్షల కోట్లకు పెంచుతుందని అంచనా. ఈ ఒప్పందం భారతీయ తయారీదారులు, రైతులకు జుఖ మార్కెట్లను తెరుస్తుంది, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు ప్రోత్సాహాన్నిస్తుంది.భారత్, యూరోపియన్ యూనియన్‌లు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (FTA) విజయవంతంగా ముగించాయి. వాషింగ్టన్ సుంకాల విధానాల వల్ల ఏర్పడిన అస్థిర ప్రపంచ వాతావరణం, వాణిజ్య అడ్డంకుల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఖీూ యూరోపియన్ యూనియన్‌కు భారత్ ఎగుమతులను రూ.64 లక్షల కోట్లు పెంచుతుందని భావిస్తున్నారు. ఇది భారతదేశ ూవీజులు, తయారీదారులు, రైతులు, నిపుణులకు జుఖ మార్కెట్లను కూడా తెరుస్తుంది. ఇది 9,425 టారిఫ్ లైన్లను తొలగించడం, వస్త్రాలు, దుస్తులు, తోలు, రత్నాలు, నగలు, హస్తకళలు, టీ, సుగంధ ద్రవ్యాలు, సముద్ర ఉత్పత్తులు, అలాగే ఇంజనీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలతో సహా హైటెక్ ఎగుమతుల వంటి శ్రమ-ఇంటెన్సివ్ రంగాలకు మార్కెట్ ప్రాప్యతను పెంచాలని ప్రతిపాదిస్తుంది.ఈ అంశాలన్నింటిలో ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ అనేక రాష్ట్రాలకు భారీ ప్రయోజన చేకూరనుంది. వాటిలో మన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్? కూడా ఉన్నాయి. ఈ ఒప్పందం చిన్న రాష్ట్రాలకు, పెద్ద రాష్ట్రాలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ నుండి తమిళనాడు వరకు డజనుకు పైగా రాష్ట్రాలు, పెద్దవి, చిన్నవి రెండూ ఎగుమతి ప్రయోజనాలు పొందనున్నాయి. ఈ ఒప్పందం నుండి తెలంగాణ, ఏపీ ఏ విధంగా ప్రయోజనం పొందుతాయో ఇప్పుడు చూద్దాం..

**తెలంగాణ..**

తెలంగాణ రాష్ట్రం వస్త్ర, అధునాతన తయారీ రంగాల సమతుల్య కలయిక నుండి ప్రయోజనం పొందుతుంది. హైదరాబాద్-వరంగల్ లింక్ వస్త్ర, దుస్తులు ఎగుమతులను విస్తరించగలదు, మీూవీజులు, శ్రమ-ఇంటెన్సివ్ యూనిట్లలో ఉపాధిని పెంచుతుంది. హైదరాబాద్ ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులు పెరుగుతాయి. ఇది అధిక-విలువైన ప్రపంచ సరఫరా గొలుసులలో రాష్ట్ర పాత్రను బలోపేతం చేస్తుంది.

**ఆంధ్రప్రదేశ్..**

యూరోపియన్ యూనియన్ నుండి పెరుగుతున్న డిమాండ్, విలువ జోడింపు ద్వారా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత ఎగుమతి ఆర్థిక వ్యవస్థ బలంగా ప్రయోజనం పొందుతుందని భావిస్తున్నారు. విశాఖపట్నం, కాకినాడలలో రొయ్యలు, సముద్ర ఆహార ఎగుమతులు పెరుగుతాయని, మత్స్య, ప్రాసెసింగ్, కోల్డ్-చైన్ రంగాలలో ఉపాధిని సృష్టిస్తుందని భావిస్తున్నారు.

# శరీరంలో కొవ్వు ఎంతనేది కాదు, ఎక్కడ ఉందనేదీ ముఖ్యం! - తాజా అధ్యయనంలో కీలక విషయాలు!!

శరీరంలో కొవ్వు పేరుకుపోతే మెదడుకు ముప్పు! - చాలా సమస్యలు వచ్చే ప్రమాదముందని నిపుణుల హెచ్చరిక



కొంతమంది లావుగా ఉన్నా, జబ్బులేమీ లేవు కాబట్టి ఆరోగ్యం బాగానే ఉందని అనుకుంటారు. మరికొందరు నడుము చుట్టూ కొవ్వు పేరుకుపోయి ఉంటారు. కానీ, చూడ్డానికి సన్నగానే ఉన్నాం కాబట్టి ఏం పర్వాలేదని అనుకుంటారు. కానీ, ఇవి రెండూ ఉదాసీనంగా ఉండాల్సిన విషయాలు కావని అంటున్నారు నిపుణులు. సన్నగా, లావుగా ఉండడమనేది పక్కన పెడితే, శరీరంలో కొవ్వు మోతాదు ఎంత? అది ఏ భాగంలో నిల్వ ఉందనేది చాలా కీలకమని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

### కొవ్వు పేరుకుపోతే :

అధిక బరువు వల్ల అనారోగ్య సమస్యల బారినపడే ప్రమాదం ఉందనేది అందరికీ తెలుసు. అయితే, ఊబకాయం లేకున్నా, శరీరంలో కొవ్వు శాతం ఎక్కువైతే మాత్రం అధిక రక్తపోటు, మధుమేహంతోపాటు గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్ర జబ్బులు కూడా వస్తాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇందులోనూ.. శరీరంలో కొన్ని ప్రాంతాల్లో కొవ్వు పేరుకుపోతే మెదడు వయసు మళ్లడం, నిర్ణయాలు తీసుకునే శక్తి సన్నగిల్లడం తదితర సమస్యలు వస్తాయని తాజా అధ్యయనం హెచ్చరించింది. చైనాలోని ద అఫిలియేటెడ్ హాస్పిటల్ ఆఫ్ గ్జువాహు మెడికల్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఖఖ బయోబ్యాంక్‌కు చెందిన దాదాపు 26 వేల మంది డేటాను ఇందుకోసం కోసం విశ్లేషించారు. వీ=× స్కాన్ ఫలితాలను ఉపయోగించి వారి శరీరంలో ఏఏ భాగాల్లో కొవ్వు నిల్వ ఉందో గమనించారు. గతంలో బాడీ మాస్ ఇండెక్స్ ద్వారానే ఒబేసిటీ, చికిత్సపై అధ్యయనాలు జరగ్గా, తాజా పరిశోధనలో శరీరంలో కొవ్వు పంపిణీపై ఉన్న డేటా ఆధారంగా ముందుకెళ్లారు.

### నరాల సంబంధిత సమస్యలు :

క్లోమం చుట్టూ కొవ్వు పేరుకుపోతే సన్నగా కనిపించే వారిలోనూ తీవ్రమైన దుష్పరిణామాలు ఉంటాయని తాజా పరిశోధనలో వెల్లడైంది. శరీరంలో కొవ్వు శాతం ఎక్కువగా ఉండి లావుగా ఉన్నవారికి కూడా ముప్పు తప్పదని గతంలోనే పరిశోధలు నిరూపించాయి. ఈ రెండు సమస్యలు కూడా నరాల సంబంధిత రోగాలను సృష్టిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. మెదడు వయసు పెరగడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం క్షీణించడం తదితర సమస్యలు వస్తాయని అంటున్నారు.

### కనిపించేది మాత్రమే చూడొద్దు! :

ప్రస్తుతం డాక్టర్లు అందరూ లివర్ చుట్టూ ఉన్న కొవ్వుపైనే దృష్టి పెడుతున్నారని పరిశోధకులు పేర్కొన్నారు. కానీ, క్లోమం చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెబుతున్నారు. చాలా సందర్భాల్లో క్లోమం చుట్టూ కొవ్వున్న వారు సన్నగా కనిపిస్తుంటారని, దీంతో వారిలో కొలెస్ట్రాల్ లేనట్టుగా భావిస్తుంటారని చెప్పారు. దీనివల్ల సమస్యను గుర్తించడం కష్టమవుతుందన్నారు. సన్నగా కనిపిస్తూ శరీర బరువు సూచీ నిర్దేశిత పరిమితుల్లోనే ఉన్నవారిలోనూ కొవ్వు, కండరాల నిష్పత్తి చాలా ఎక్కువగా ఉంటుందని వివరించారు. ఇలాంటి వారికి మెదడు సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదముందని పేర్కొన్నారు. ఒబెసిటీ నిర్ధారణకు, చికిత్సకు ఇప్పుడున్న సంప్రదాయ పద్ధతులు సరిపోవని, శరీర బరువు, రూపు కాకుండా కొవ్వు ఎక్కడెక్కడ పేరుకుపోయిందనే అంశంపైన ఆధారపడి డాక్టర్లు ముప్పును అంచనా వేయాలని సూచించారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ప్రవాసులు పంపే సొమ్ము స్వీకరణలో

# భారత్‌దే అగ్రస్థానం ఆర్థిక సర్వే

2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రవాసులు భారత్ కు పంపే నగదు 135.4 బిలియన్ డాలర్లకు చేరుకుందని కేంద్రం వెల్లడి- పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్



విదేశాల నుంచి ప్రవాస భారతీయులు పంపే సొమ్ము(రెమిటెన్స్) స్వీకరణలో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోందని కేంద్రం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రవాసులు భారీ ఎత్తున భారత్ కు విదేశీ ద్రవ్య చెల్లింపులు చేసినట్లు వెల్లడిచింది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో సుమారు 135.4 బిలియన్ డాలర్ల రెమిటెన్స్ స్వీకరణతో మరోసారి తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నట్లు గురువారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో పేర్కొంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల నుంచి చెల్లింపుల వాటా పెరిగిందని పేర్కొంది. ఇది మన దేశానికి చెందిన నైపుణ్యం కలిగిన నిపుణులు విదేశాల్లో గణనీయంగా రాణిస్తున్నారన్న దానికి సంకేతంగా నిలుస్తుందని కేంద్రం పేర్కొంది. ఒకవైపు ప్రపంచ ఆర్థిక పరిస్థితులు కఠినతరం అవుతున్నప్పటికీ, భారత్ మాత్రం స్థిరంగా గణనీయమైన స్థూల పెట్టుబడి ప్రవాహాలను ఆకర్షించిందని చెప్పింది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు కుమారుడు...

పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య...



హైదరాబాద్, జనవరి 29(ఆకాంక్ష) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ నాగోల్ రాక్ టౌన్ కాలనీలోని పవన్ సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా నాయకుడు సామ్రాట్ గుప్తా కుమారుడు తర్షిత్ తేజ ను ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తర్షిత్ తేజ ఆరోగ్య పరిస్థితిని, రోడ్డు ప్రమాదం జరిగిన తీరును సామ్రాట్ ను అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట జిల్లాలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తర్షిత్ తేజ తన బంధువులతో కారులో వెళు తుండగా లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో తర్షిత్ తేజ కుడికాలు, కుడి చేయి విరిగాయి. పవన్ సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో రేపు సర్జరీ చేయనున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య సామ్రాట్ కు అతని భార్యకు ధైర్యం చెప్పి మందుల ఖర్చుల కోసం ఐదు వేలు సహాయం చేశారు.

# నాన్నతో కలిసి డిన్నర్ చేయడం.. పిల్లల చదువు, భవిష్యత్తును మార్చేస్తుందా

నాన్నతో కలిసి కనీసం వారానికి నాలుగుసార్లు డిన్నర్ చేసే పిల్లలు మెరుగైన అకడమిక్ స్కిల్స్ కలిగి ఉంటారని తాజా అధ్యయనం పేర్కొన్నది.



పేరెంట్స్‌కు పిల్లలపై ఉండే ప్రేమ ఎంత గొప్పదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారు ఏం చేసినా పిల్లల ఆనందం కోసం, ఆరోగ్యం కోసం, వారి క్షేమం కోసం, మెరుగైన భవిష్యత్తుకోసం చేస్తుంటారు. ఎన్ని కష్టాలకైనా ఎదురొడ్డి పిల్లలే సర్వస్వంగా బతికేస్తుంటారు. అయితే ఇటీవల ఫ్లోరిడా యూనివర్సిటీ నిర్వహించిన తాజా అధ్యయనం మాత్రం మరో ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. ఏంటంటే.. తండ్రితో కలిసి డిన్నర్ చేసే పిల్లలు అకడమిక్‌గా మెరుగైన పనితీరు కనబరిచే అవకాశం ఎక్కువ. చదువులో, పలు ఇతర విషయాల్లో మంచి సామర్థ్యాన్ని కనబరుస్తారు. ఆత్మ విశ్వాసాన్ని కలిగి ఉంటారు.

### భాషా నైపుణ్యాలు కూడా..

నాన్నతో కలిసి తరచుగా లేదా కనీసం వారానికి నాలుగుసార్లు రాత్రి భోజనం చేసే పిల్లల్లో, అలా చేయనివారితో పోలిస్తే మెరుగైన అకడమిక్ తెలివితేటలు ఉంటాయని అధ్యయనం పేర్కొన్నది. అయితే ఇది గ్రేడ్స్‌తో సంబంధం లేకుండా కాగ్నిటివ్ అండ్ ఎమోషనల్ డెవలప్ మెంట్‌కు సంబంధించినదని నిపుణులు పేర్కొంటున్నారు. నాన్నతో కలిసి డిన్నర్ చేసే అలవాటు పిల్లల్లో మెరుగైన వోకాబ్యులరీ, భావోద్వేగ నియంత్రణ సామర్థ్యాలను పెంచుతుంది. ప్రవర్తనా పరమైన లోపాలను నివారిస్తుంది. అంతేకాకుండా డిన్నర్ చేసే సమయంలో సంభాషణలు పిల్లల భాషా నైపుణ్యాలను పెంచుతాయి. రీడింగ్, మ్యాథ్, సైన్స్‌లలో మెరుగైన సామర్థ్యాన్ని కనబర్చడంలోనూ ఇది పరోక్షంగా మేలు చేస్తున్నదని అధ్యయం స్పష్టం చేసింది.

### కారణమిదే..

ఫ్లోరిడా విశ్వవిద్యాలయానికి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ సైన్సెస్ ద్వారా వెలువడిన అధ్యయనాలు కూడా ఫ్యామిలీ మీల్స్ లేదా ఫ్యామిలీ డిన్నర్లు పిల్లల అకడమిక్ పనితీరును మెరుగు పరుస్తాయని, హోమ్‌వర్క్‌పై ఫోకస్, రీడింగ్ ఇంట్రెస్ట్‌ను పెంచుతాయని చెబుతున్నాయి. ముఖ్యంగా తండ్రి సమక్షంలో ఉండటం, మాట్లాడటం, మోటివేషన్ పొందడం వంటివి పిల్లల భావోద్వేగ అభివృద్ధిలో కీ రోల్ పోషిస్తాయి. ఇది వారి అకడమిక్ ప్రతిభకు, భావోద్వేగ స్థిరత్వానికి, మానసిక వికాసానికి సహాయపడుతుంది. అయితే అధ్యయనం కేవలం తండ్రితో కలిసి డిన్నర్ చేసే సంతానంపై ఫోకస్ చేసింది. కానీ తల్లి సమక్షంలో లేదా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులందరి సమక్షంలో కలిసి డిన్నర్ చేయడం కూడా పిల్లల్లో మెరుగైన భావోద్వేగ సామర్థ్యాన్ని, తెలివితేటలను పెంచుతాయని నిపుణులు అంటున్నారు.

# డబ్ల్యూటీసీ పాయింట్ల ఒత్తిడి- పిచ్‌ల తయారీపై రాహుల్ ద్రవిడ్ సంచలన వ్యాఖ్యలు!



డబ్ల్యూటీసీ పాయింట్ల కోసం హోమ్ టీమ్స్ అన్నీ రిజల్ట్ ఓరియెంటెడ్ పిచ్‌లనే కోరుకుంటున్నాయ్ - ప్రతి మ్యాచ్ గెలవాలనే ఒత్తిడి పెరగడం వల్ల పిచ్‌ల స్వభావం మారుతోంది- ద్రవిడ్ కామెంట్స్

టెస్ట్ క్రికెట్ అంటే ఒకప్పుడు ఐదు రోజుల పాటు ఓపికతో ఆడే ఆట. కానీ ఇప్పుడు సీన్ మొత్తం మారిపోయింది. కేవలం మూడు లేదా నాలుగు రోజుల్లోనే మ్యాచ్‌లు ముగిసిపోతున్నాయి. అసలు బ్యాటర్లు తడబడటానికి బౌలర్లు రెచ్చిపోవడానికి కారణం కేవలం టెక్నిక్ లోపమేనా? లేక దీని వెనుక ఏదైనా బలమైన కారణం ఉందా? ఈ విషయంలో టీమ్ ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. డబ్ల్యూటీసీ పాయింట్ల వేటలో పడి అసలైన టెస్ట్ క్రికెట్ మజా ఎక్కడో మిస్ అవుతోందనే సంకేతాలను ఆయన ఇచ్చారు. ద్రవిడ్ ఏమన్నారనే వివరాల్లోకి వెళితే!

### పాయింట్ల ఒత్తిడి- మారిన పిచ్‌ల తీరు

డబ్ల్యూటీసీ పాయింట్ల ప్రాముఖ్యం పెరగడంతో హోమ్ టీమ్స్‌పై ప్రతి మ్యాచ్ గెలవాలనే ఒత్తిడి విపరీతంగా పెరిగిపోయిందని రాహుల్ ద్రవిడ్ అభిప్రాయపడ్డారు. “పాత రోజుల్లో మనం కేవలం సిరీస్ గెలిస్తే చాలు అనుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ప్రతి టెస్ట్ మ్యాచ్ రిజల్ట్ పాయింట్ల పట్టికపై ప్రభావం చూపుతోంది“ అని ఆయన పేర్కొన్నారు. ఈ ఒత్తిడి వల్లే పిచ్ క్యూరేటర్లు ఫలితం వచ్చేలా, అంటే బౌలర్లకు ఎక్కువగా అనుకూలించేలా వికెట్లను తయారు చేస్తున్నారని ద్రవిడ్ వివరించారు. దీనివల్ల బ్యాటర్లు క్రీజులో నిలబడటం కష్టతరంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

### ఇండియాలోనే కాదు- ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి!

చాలామంది కేవలం ఇండియాలోనే పిచ్‌లు బౌలర్లకు సహకరిస్తాయని భావిస్తుంటారు. కానీ ద్రవిడ్ ఈ వాదనను కొట్టిపారేశారు. డబ్ల్యూటీసీ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఫలితం ఆధారిత పిచ్‌లే కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. హోమ్ అడ్వాంటేజ్‌ను వాడుకుంటూ ప్రత్యర్థిని దెబ్బకొట్టడానికి ప్రతి దేశం బౌలర్లకు అనుకూలించే వికెట్లనే కోరుకుంటోంది. ఎవరూ కూడా మ్యాచ్ డ్రా అవ్వాలని కోరుకోవడం లేదని, ఫలితం కోసం పిచ్‌లను ఎక్స్‌ట్రీమ్ కండిషన్స్‌లోకి తీసుకెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో కూడా ఈ పాయింట్ల ఒత్తిడిని చాలాసార్లు అనుభవించానని ద్రవిడ్ గుర్తు చేసుకున్నారు.

### పాయింట్ల పట్టికలో వెనుకబడ్డ భారత్

ప్రస్తుతం జరుగుతున్న డబ్ల్యూటీసీ (2025-27) సైకిల్‌లో టీమ్ ఇండియా పరిస్థితి ఏమంత బాగోలేదు. తాజాగా అందుబాటులో ఉన్న పాయింట్ల పట్టిక ప్రకారం భారత్ 9 మ్యాచుల్లో 4 విజయాలు, 4 ఓటములతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. భారత్ విన్నింగ్ పర్సంటేజ్ కేవలం 48.15 శాతంగానే ఉంది. ఆస్ట్రేలియా 87.50 శాతంతో అగ్రస్థానంలో ఉండగా, న్యూజిలాండ్, సౌత్ ఆఫ్రికా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. భారత్ గనుక 2027లో జరిగే ఫైనల్ చేరాలంటే రాబోయే సిరీస్‌ల్లో ప్రతి మ్యాచ్‌ను అత్యంత భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది.

### గత ప్రదర్శన- ఎదురైన సవాళ్లు

టీమ్ ఇండియా తన డబ్ల్యూటీసీ ప్రయాణంలో ఇప్పటివరకు మిశ్రమ ఫలితాలను అందుకుంది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకోగా, వెస్ట్ ఇండీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. అయితే సౌత్ ఆఫ్రికా చేతిలో సొంతగడ్డపైనే 0-2తో వైట్‌వాష్ అవ్వడం భారత్ అవకాశాలను దెబ్బతీసింది. పిచ్‌లు బౌలర్లకు ఎక్కువగా సహకరించడం వల్ల మన బ్యాటర్లు వరుసగా విఫలమవ్వడం ఇక్కడ గమనించాల్సిన విషయం. కేవలం ఫలితం కోసమే వికెట్లు తయారు చేయడం వల్ల టెస్ట్ క్రికెట్ లో ఉండే సహజమైన బ్యాటింగ్ క్లాస్ తగ్గిపోతోందని విశ్లేషకులు కూడా భావిస్తున్నారు.

### ఫైనల్ చేరే అవకాశాలు ఎంత

డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికను గమనిస్తే భారత్ కంటే పాకిస్థాన్ మెరుగైన స్థానంలో ఉండటం గమనార్హం. రాహుల్ ద్రవిడ్ చెప్పినట్లుగా ఫలితాల కోసం చూసే క్రమంలో బ్యాటింగ్ వైఫల్యాలు ఎదురవ్వకుండా జాగ్రత్త పడితేనే టీమ్ ఇండియా తన ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోగలదు. పిచ్‌ల తయారీలో సమతుల్యత పాటిస్తూ స్వదేశంలో జరిగే మ్యాచుల్లో గరిష్ఠ పాయింట్లు సాధించడం ఇప్పుడు టీమ్ ఇండియా ముందున్న ఏకైక మార్గం. డబ్ల్యూటీసీ ఒత్తిడిని అధిగమించి భారత్ అద్భుతం సృష్టిస్తుందో లేదో వేచి చూడాలి. ఏదేమైనా టెస్ట్ క్రికెట్‌లో పిచ్‌ల తయారీ అనేది డబ్ల్యూటీసీ పాయింట్ల చుట్టూ తిరుగుతోంది. రాహుల్ ద్రవిడ్ చేసిన ఈ కామెంట్స్ పిచ్ క్యూరేటర్లకు టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఒక కొత్త ఆలోచనను ఇస్తోంది. మరి రాబోయే మ్యాచుల్లో టీమ్ ఇండియా ఎలాంటి పిచ్‌లపై ఆడుతుందో వేచి చూడాలి.

# వరల్డ్‌కప్ ముందు బయటపడ్డ భారత్ బలహీనత!- ప్రత్యర్థులకు ప్లస్ పాయింట్ అవుతుందా

భారత్ న్యూజిలాండ్ - సిరీస్‌లో తొలి ఓటమి- వరల్డ్‌కప్ ముంగిట ఆ విషయంలో ఆందోళన



స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత్ తొలి ఓటమి చవిచూసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాలతో భారత్ జోరు మీదుండడంతో క్లీన్‌స్వీప్ పక్కా అని ఫ్యాన్స్ భావించారు. కానీ, బుధవారం విశాఖపట్టణంలో జరిగిన నాలుగో మ్యాచ్‌లో 50 పరుగులు తేడాతో కివీస్ నెగ్గింది. 216 పరుగుల భారీ ఛేదనలో భారత్ 18.4 ఓవర్లలో 165 స్కోర్‌కే పరిమితమైంది. దీంతో టీమ్‌ఇండియా అభిమానుల్లో ఓ విషయంపై ఆందోళన నెలకొంది.

### అదే టీమ్‌ఇండియా బలహీనతా

పొట్టి ఫార్మాట్‌లో టీమ్‌ఇండియా దూసుకుపోతున్నప్పటికీ, టీ20 వరల్డ్ కప్ ముంగిట ఓ అంశం కలవరపెడుతోంది. టీ20ల్లో ఇప్పటికే భారత్ వరుసగా 11 సిరీస్ ల్లో విజయం సాధించి జోష్ లో ఉంది. అయితే 210+ పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మాత్రం తడబాటుకు గురవుతోంది. జట్టులో స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ టీ20 చరిత్రలో టీమ్‌ఇండియా ఇప్పటిదాకా 210 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఒక్కసారి కూడా ఛేదించలేదు. దీంతో ఇది వరల్డ్ కప్ ముంగిట భారత్‌కు బలహీనతే అని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు.

### 20 హిస్టరీ ఇదీ!

భారత్ 20 క్రికెట్‌లో ఇప్పటిదాకా 118 సార్లు ఛేజ్ చేసింది. అందులో 80 మ్యాచ్ ల్లో విజయం సాధించింది. ఇందులో ఒక్క మ్యాచ్‌లో కూడా 210 టార్గెట్ లేకపోవడం గమనార్హం. మరో 34 టీ20ల్లో ఓటమి పాలైంది. మిగిలిన నాలుగు మ్యాచ్‌ల ఫలితాలు తేలలేదు.

### ప్రత్యర్థులకు ఛాన్స్!

వాస్తవానికి టీమ్‌ఇండియా తొలుత బ్యాటింగ్ చేసిన సందర్భాల్లో భారీ స్కోర్లు సాధించింది. ఈ సిరీస్ లోనూ మూడో మ్యాచ్‌లో 154 పరుగుల లక్ష్యాన్ని 10 ఓవర్లలోనే అందుకొని రికార్డు సృష్టించింది. అయితే ఆ తర్వాత మ్యాచ్ లో మాత్రం డీలా పడిపోయింది. సిరీస్ లో జోష్ మీదున్న భారత్ 216 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోవడం అభిమానులకు నిరాశ కలిగించింది. త్వరత్వరగా వికెట్లు పడడం, ఒత్తిడి పెరిగిపోవడంతో ఓటమి చవిచూసింది. ఈ నేపథ్యంలో టీ20ల్లో 210 కంటే ఎక్కువ పరుగులు సాధిస్తే భారత్‌పై విజయం ఖాయం అనే పరిస్థితి తలెత్తింది. ఇది ప్రత్యర్థులకు అవకాశంగా మారుతోంది. ఒకవేళ తొలుత బ్యాటింగ్ చేసి 201కంటే ఎక్కువ రన్స్ చేస్తే, టీమ్‌ఇండియాను ఒత్తిడిలోకి నెట్టవచ్చు అని భావించే అవకాశం ఉంది. అందుకే ఇప్పటికైనా భారీ ఛేదనలో టీమ్‌ఇండియా ఒత్తిడికి లోనవకుండా, ఎంతటి లక్ష్యాన్నైనా అందుకునేలాగా జట్టులో మార్పు రావాలని ఆశిస్తున్నారు.

### ముందుంది వరల్డ్ కప్

మరో 9 రోజుల్లో పొట్టి కప్పు టోర్నమెంట్ షురూ కానుంది. ఇది మెగా టోర్నమెంట్ కాబట్టి, ఇందులో మేటి జట్లతోనూ ఆడాల్సి ఉంటుంది. ముఖ్యంగా నాకౌట్ మ్యాచ్ ల్లో ఇలాంటి పరిస్థితి తలెత్తితే, పట్టు వీడకుండా పోరాడాల్సిందే. లేదంటే టోర్నీ నుంచి నిష్క్రమించే ప్రమాదం ఎదురయ్యే అవకాశం ఉంది.



# సుధీర్ బాబు నమ్మాడు.. ఈగోల వల్లే ఆ సినిమా సరిగ్గా తీయలేకపోయా: హర్షవర్ధన్

నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ తన మామా మశ్చీంద్ర మూవీ పరాజయానికి తన తప్పులే 80 శాతం కారణమని వెల్లడించారు. ఈగో క్లాషెస్, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, ప్రొడక్షన్ బాధ్యతలపై అవగాహన లేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. తన తొలి చిత్రం గుడ్ బ్యాడ్ అగ్లీ విడుదల కాలేదని, ఈ అనుభవాలు తనకు గుణపాఠాలని తెలిపారు. దర్శకుడు, నటుడు హర్షవర్ధన్ ఓ ఇంటర్వ్యూలో తన ఇటీవల విడుదలైన చిత్రం మామా మశ్చీంద్ర పరాజయం గురించి, అలాగే తనకు దర్శకుడిగా ఎదురైన సవాళ్లు, నేర్చుకున్న గుణపాఠాల గురించి వివరించారు. మామా మశ్చీంద్ర పరాజయానికి సుమారు 80 శాతం తన నిర్ణయాలే కారణమని ఆయన అంగీకరించారు. ఈగోలు, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, ప్రొడక్షన్ బాధ్యతలను సరిగ్గా అంచనా వేయలేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. మామా మశ్చీంద్రకు ముందు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే చిత్రానికి తాను దర్శకత్వం వహించినట్లు హర్షవర్ధన్ తెలిపారు. యాంకర్ శ్రీముఖి లీడ్ రోల్‌లో నటించిన ఈ చిత్రం 2018లోనే పూర్తయినప్పటికీ, నిర్మాతల సమస్యల కారణంగా ఇంకా విడుదల కాలేదని చెప్పారు. ఇది తన మొదటి దర్శకత్వ ప్రయత్నం అని, ఈ సినిమా ద్వారా తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని భావించినట్లు పేర్కొన్నారు. సుధీర్ బాబు మొదటి నుంచి తనపై నమ్మకంతో ఉన్నారని, దర్శకుడిగా తనకు అవకాశం ఇవ్వడానికి ఆయన ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కరోనా మహమ్మారి తర్వాత పరిస్థితులు మారినప్పుడు, సుధీర్ బాబు శ్రీదేవి సోడా సెంటర్ చిత్రంలో నటిస్తున్న సమయంలో, హర్షవర్ధన్‌తో కలిసి ఒక ఎంటర్‌టైనర్ చేయాలనే ఆలోచనకు వచ్చారని వివరించారు. సుధీర్ బాబుకు కథ నచ్చడంతో, పెద్ద బడ్జెట్ సినిమాకు అవసరమైన బాధ్యతలను సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడం తన తప్పు అని హర్షవర్ధన్ అంగీకరించారు. "ఎవరితో ఎలా మాట్లాడాలి, ఎలా కన్విన్స్ చేయాలి, ఎంత ఎఫర్ట్ పెట్టాలి" అనే విషయాలపై తనకు అవగాహన లేకపోవడం వల్ల అనుకున్న విధంగా సినిమాను తీయలేకపోయానని పేర్కొన్నారు. సమస్యలు మొదట్లోనే తనకు తెలిసిపోయినా, ఓవర్‌కాన్ఫిడెన్స్‌తో ముందుకు వెళ్లడం, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, అజ్ఞానం వంటివి సినిమా పరాజయానికి దారితీశాయని ఆయన అన్నారు. పెద్ద నష్టం రాకముందే చిన్న నష్టంతో గుణపాఠాలు నేర్చుకోవడం మంచిదని, తన విషయంలో అదే జరిగిందని తెలిపారు. "రూ. 100 సంపాదించినప్పుడు దెబ్బ తగలడం మంచిదా? రూ. 10,000 కోట్లు సంపాదించినప్పుడు దెబ్బ తగలడం మంచిదా?" అనే ఉదాహరణతో చిన్న తప్పిదాల నుంచి నేర్చుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. తాను వేగంగా ఆలోచిస్తానని, తన వేగానికి అడ్డుపడితే అనుకున్నది పలచబడిపోతుందని, ఇది తన సమస్య అని హర్షవర్ధన్ పేర్కొన్నారు. నటుడిగా బిజీగా ఉన్నప్పటికీ, దర్శకుడిగా తన క్రాఫ్ట్‌ను నిరూపించుకోవాలనే తపనతోనే ఈ మార్గంలోకి వచ్చానని, ఈ అనుభవాలు తనకు మరింత పరిపక్వతను నేర్పాయని ముగించారు.





## రాధికకు ఆఫర్స్ రావడం లేదా..? లేక కావలనే బ్రేక్ తీసుకుంటుందా..?

నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపోయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి ఆడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపోయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి ఆడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపోయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి ఆడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, డీజే టిల్లు సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పూరీజగన్నాధ్ దర్శకత్వంలో వచ్చిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన ఈ భామ అందానికి మంచి మార్కులు పడ్డాయి. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, డీజే టిల్లు సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పూరీజగన్నాధ్ దర్శకత్వంలో వచ్చిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన ఈ భామ అందానికి మంచి మార్కులు పడ్డాయి. మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ అఫ్ గోదావరి సినిమాల్లో నటించింది. మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ అఫ్ గోదావరి సినిమాల్లో నటించింది. టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు. టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది.

# ఆ సినిమా నాకు చాలా స్పెషల్.. కానీ ఆ పాత్ర అస్సలు నచ్చలేదు.. హీరోయిన్ సంగీత..



దక్షిణాదిలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లలో సంగీత ఒకరు. తక్కువ సమయంలోనే నటిగా అలరించి మెప్పించింది. తెలుగు, తమిళం భాషలలో పలు చిత్రాల్లో నటించింది. ఇప్పుడు సహాయ నటిగా అలరిస్తుంది. సంగీత అంటే ఠక్కున గుర్తొచ్చే చిత్రం ఖడ్గం. ఈ సినిమాలో అమాయకమైన నటనతో కట్టిపడేసింది. టాలీవుడ్ హీరోయిన్ సంగీత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. సంగీత ఖడ్గం సినిమా తన కెరీర్‌లో అత్యంత కీలకమైన, మరచిపోలేని అనుభవాలను అందించిన చిత్రంగా పేర్కొన్నారు. ఈ సినిమా తన జీవితానికి, కెరీర్‌కు ఒక మలుపు అని ఆమె అన్నారు. ఖడ్గంలో తనకు ఎన్నో మంచి అనుభవాలు ఉన్నాయని, ఇదొకటి అని చెప్పడం కష్టం కానీ, ఈ సినిమా తన కెరీర్‌నే మార్చివేసిందని వివరించారు. షూటింగ్ మొదటి రోజు జరిగిన ఒక సంఘటనను గుర్తు చేసుకుంటూ, అప్పటికి దర్శకుడు వంశీ తప్ప తనకు యూనిట్‌లో ఎవరూ తెలియదని సంగీత తెలిపారు. మేకప్ మ్యాన్ తన ముఖానికి పసుపు రంగు మేకప్‌ను, రోజ్ ఇక్కడ, జుట్టు నిటారుగా, జిడ్డుగా ఉండేలా చేశాడు అని, ఇది పూర్తిగా తప్పుగా ఉందని ఆమె అన్నారు. మేకప్ ఎప్పుడూ నటీనటులకు ప్లస్ అవ్వాలి కానీ, తనకు అది మైనస్ మైనస్ మైనస్ గా అనిపించిందని సంగీత పేర్కొన్నారు. మేకప్ పూర్తయ్యాక, అద్దంలో తనను తాను చూసుకోవడానికి కూడా సిగ్గుపడ్డానని, బయటకు వచ్చి షాట్ ఇవ్వడానికి భయపడి, వంశీని లోపలికి వచ్చి చూడమని కోరానని తెలిపారు. వంశీ వచ్చి, "అరే, బాగుందే. పర్‌ఫెక్ట్, ఫెంటాస్టిక్. అవుట్ ఆఫ్ ద వరల్డ్ యు ఆర్!" అని ప్రశంసించడంతో ఆమె ఆశ్చర్యపోయానని.. ఇది వంశీకి అలవాటైన మాటలని, ఆయన అద్భుతమైన ప్రశంసలతో వెంటనే షూటింగ్ ప్రారంభించమని చెప్పారని సంగీత గుర్తు చేసుకున్నారు. బయటకు వెళ్లిన తర్వాత యూనిట్ సభ్యులు "బాగుంది, బాగుంది" అని అన్నా, అక్కడి జనంలో కొందరు "వంశీకి పిచ్చి పట్టిందా? ఈ అమ్మాయిని వేశారేంటి? రవితేజ పక్కన ఈ అమ్మాయా?" అని గుసగుసలాడటం విన్నానని, ఆ మాటలు తన ఆత్మవిశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీశాయని ఆమె చెప్పారు. సినిమా విడుదలైన తర్వాత కూడా తాను థియేటర్‌లో చూడలేదని, చెన్నైలో ఒక ప్రివ్యూ థియేటర్‌లో చూశానని, అప్పుడు కూడా సినిమా ప్రభావం తనకు పూర్తిగా అర్థం కాలేదని తెలిపారు. అయితే, ఖడ్గం విడుదలైన తర్వాత ఇక్కడ వచ్చిన స్పందన చూసి, సినిమా ఎంతటి విజయం సాధించిందో, ఎంతటి ప్రభావం చూపిందో తెలిసిందని సంగీత వివరించారు. అందుకు దర్శకుడు వంశీకి ఎల్లప్పుడూ ధన్యవాదాలు చెబుతానని అన్నారు. ఖడ్గంలో "ఒక్క ఛాన్స్" డైలాగ్ గురించి అడిగినప్పుడు, అది ఏడుస్తూ చెప్పాల్సిన సందర్భం అని, మళ్లీ చెప్పాలంటే కష్టం కానీ, చెప్పడానికి ప్రయత్నిస్తానని ఆమె అన్నారు. నటిగా తన కెరీర్‌లో క్లాసికల్ డాన్స్‌తో కూడిన సినిమాలో నటించాలనే తన కల ఇంకా ఉందని, తాను ఇంకా నటిస్తున్నానని, జీవితం ఉందని పేర్కొన్నారు. ఈ అబ్బాయి చాలా మంచివాడు సినిమాలో ఒక చిన్న క్లాసికల్ డాన్సర్ పాత్ర చేసినా, అది డాన్స్ బేస్డ్ సినిమా కాదని సంగీత వివరించారు.

# సినిమాలో ఆయన కూడా ఉన్నాడు.. కానీ ఎడిటింగ్‌లో తీసేశాం.. ఆడియన్స్‌కు షాక్ ఇచ్చిన అనిల్



మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ సంక్రాంతి కానుకగా విదులైన ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేష్ కూడా నటించారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా థియేటర్స్ లో దుమ్మురేపింది. సుమారు రూ. 400కోట్ల వరకు గ్రాస్ వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో మెగాస్టార్ వింటేజ్ లుక్ లో కనిపించి మెప్పించారు. మెగాస్టార్ వింటేజ్ లుక్స్ మాత్రమే కాదు ఆయన కామెడీ టైమింగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో చిత్రయూనిట్ తో పాటు మెగా అభిమానులంతా ఆనందంలో తేలిపోతున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడంతో దర్శకుడు అనిల్ రావిపూడి క్రేజ్ మరింత పెరిగిపోయింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఒక హీరో కోసం కథ రాసేటప్పుడు ఆయనపై పూర్తి ప్రేమ, అభిమానం ఉండాలని, అప్పుడే కథ సహజంగా, అద్భుతంగా వస్తుందని అన్నారు. చిరంజీవి లాంటి స్టార్ హీరో కోసం కథ రాసేటప్పుడు ఈ సూత్రాన్ని పాటించానని ఆయన పేర్కొన్నారు. మన శంకర వరప్రసాద్ సినిమాలో హీరో ఎంట్రీ గురించి మాట్లాడుతూ.. మొదట యాక్షన్ ఎపిసోడ్‌తో కథను ఓపెన్ చేయాలని అనుకోలేదని, బట్టలు ఆరేసుకునే వరప్రసాద్‌ను ఒక ఆంటీతో గొడవపడే సీన్‌తోనే పరిచయం చేయాలని ముందే అనుకున్నా.. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా యాక్షన్ ఓపెనింగ్ అనేది కామన్, దాన్ని బ్రేక్ చేసి ఒక సాధారణ విడాకులు తీసుకున్న భర్త దైనందిన జీవితాన్ని చూపించడం ద్వారా ప్రేక్షకులకు ఆయన పాత్రను పరిచయం చేయాలనుకున్నా.. ఆ తర్వాత నుంచే చిరంజీవి గారి మాస్ యాంగిల్, హీరోయిజం ఎలివేట్ చేశామని అనిల్ తెలిపాడు. అంతేకాకుండా సినిమాలో ఋఎం గణేష్‌తో చిత్రీకరించిన ఒక ఓ ఎపిసోడ్‌ను సినిమా నుంచి తొలగించినట్లు అనిల్ రావిపూడి తెలిపారు . రాసినప్పుడు, తీసినప్పుడు బాగానే అనిపించినా, ఎడిటింగ్ లో చూసినప్పుడు అది అనవసరంగా అనిపించిందని, కథా ఫ్లో డిస్టర్బ్ చేస్తోందని అనిపించింది. ఈ 6-7 నిమిషాల నిడివి గల సన్నివేశాన్ని తొలగించడం వల్ల సినిమాకు మంచి వేగం వచ్చిందని, చిరంజీవి గారు ఒక్కే అన్నారని అనిల్ తెలిపాడు. అలాగే సినిమా షూటింగ్ అంతా సజావుగా సాగిందని.. ప్రతిరోజు ఓ పండగలా జరిగిందని అనిల్ తెలిపాడు.

# కేకపెట్టించిన కుర్ర భామ.. పూజిత పొన్నాడ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా





కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజిత. రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రేయసి గా కనిపించింది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అందంతో నటనతో కట్టిపడేసింది పూజిత. ఆతర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజిత. రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రేయసి గా కనిపించింది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అందంతో నటనతో కట్టిపడేసింది పూజిత. రామ్ చరణ్ రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. ఆ తర్వాత రాజ్ తరుణ్ రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, రాజశేఖర్ కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ సినిమాల్లో మెప్పించింది. రామ్ చరణ్ రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. ఆ తర్వాత రాజ్ తరుణ్ రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, రాజశేఖర్ కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ సినిమాల్లో మెప్పించింది. అలాగే మాస్ మహారాజ రవితేజ రావణాసుర సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. కానీ ఆ సినిమా కూడా పెద్దగా విజయం సాధించలేదు. దాంతో ఈ ముద్దుగుమ్మకు అనుకుంత క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. అలాగే మాస్ మహారాజ రవితేజ రావణాసుర సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. కానీ ఆ సినిమా కూడా పెద్దగా విజయం సాధించలేదు. దాంతో ఈ ముద్దుగుమ్మకు అనుకుంత క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కనిపించి ఆకట్టుకుంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేసింది పూజిత.. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కనిపించి ఆకట్టుకుంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేసింది పూజిత.. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

### ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యపై

## దాడి కేసులో పరారీలో ఉన్న మతిన్ అరెస్ట్...



నిజామాబాద్//జనవరి 29 **ఆకాంక్ష** : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గంజాయి తరలిస్తున్న స్మగ్లర్లు ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యపై కారుతో ఢీకొట్టి తీవ్రంగా గాయ పరిచిన ఘటనకు సంబంధించి పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు మతిన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే ప్రమాదం జరిగిన రోజే సఫియుద్దీన్, సయ్యద్ సోహైల్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.వివరాల్లోకి వెళ్తే, శుక్రవారం రాత్రి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గంజాయి తరలిస్తున్న స్మగ్లర్లు తమ కారుతో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ సౌమ్యను ఢీకొట్టారు. ఈ ఘటనలో సౌమ్యకు తీవ్ర గాయాలు కాగా, వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సౌమ్య ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదంలో ఆమె శరీరంలోని కీలక అవయవాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ప్రాణాలను కాపాడేందుకు ఒక కిడ్నీని తొలగించాల్సి వచ్చిందని వైద్యులు వెల్లడించారు.ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పరారీలో ఉన్న మతిన్‌ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## కులగణనపై బీజేపీ మాట తప్పింది...

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత...

హైదరాబాద్//**జనవరి 29 ఆకాంక్ష** : కులగణన అంశంలో బీజేపీ దేశ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, ఈ విషయంలో ఆ పార్టీ ద్వంద్వ వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. దేశవ్యాప్తంగా కులగణనపై చర్చ జరుగుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తోందని ఆమె అన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజల అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించేందుకు రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించినట్లు కవిత తెలిపారు. కులగణన అనేది కేవలం రాజకీయ అంశం కాదని, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం అత్యంత కీలకమైన అంశమని ఆమె పేర్కొన్నారు. వివిధ వర్గాల ప్రతినిధులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు ఈ సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించారని చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలు, వాటి ఉపకులాలపై సమగ్ర సమాచారం సేకరించే బాధ్యతను తెలంగాణ జాగృతి స్వయంగా చేపడుతోందని కవిత వెల్లడించారు. రాష్ట్రంలోని సామాజిక నిర్మాణాన్ని ప్రతిబింబించే విధంగా శాస్త్రీయంగా, బాధ్యతాయుతంగా ఈ నివేదికను సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ నివేదిక ద్వారా వాస్తవ పరిస్థితులు దేశానికి తెలియజేయడమే లక్ష్యమని అన్నారు.కులగణన లేకుండా సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, సామాజిక సమతుల్యత సాధ్యం కాదని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం బీజేపీకి అలవాటుగా మారిందని విమర్శించారు. తెలంగాణ నుంచి వచ్చే ఈ నివేదిక దేశవ్యాప్తంగా జరుగుతున్న కులగణన చర్చకు దిశానిర్దేశం చేస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లా వట్టెం దేవాలయంలో లక్ష తులసీ ఉత్సవం వైభవం...



నాగర్‌కర్నూల్//**జనవరి 29 ఆకాంక్ష** : నాగర్‌కర్నూల్ జిల్లా వట్టెం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం లక్ష తులసీ అర్చన ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. సి.వి. శేషారెడ్డి దంపతుల కైంకర్యంతో ప్రతి ఏటా వట్టెం వెంకన్న సన్నిధిలో జరుగుతున్న ఈ మహోత్సవాన్ని ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, నవీన్ స్వామి, తివారి అర్చకబృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్త విధానంలో పూజా కార్యక్రమాలు సాగాయి. ఉదయం నుంచే స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అలంకరణలు, వేదమంత్రాల నడుమ తులసీ అర్చన కార్యక్రమం నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో తులసి దళాలతో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. ఈ ఉత్సవంలో దేవస్థాన వ్యవస్థాపక ట్రస్టీ సందడి ప్రతాప్ రెడ్డి దంపతులు, వికాన తరంగిణి జిల్లా సమన్వయకర్త బండారు రాజశేఖర్, దుంపల్లి జనార్దన్ రెడ్డి, సుజాత, భరత్, చంద్రా రెడ్డి, గుబ్బ సత్యం తదితర ప్రముఖులు పాల్గొన్నారు. స్వామివారి కృపతో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని అర్చకులు ఆకాంక్షించారు.

### శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో

## భీష్మ ఏకాదశి సందర్భంగా అక్షరాభ్యాసాలు....



నాగర్ కర్నూల్/**జనవరి 29 ఆకాంక్ష** : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసాలు, అన్నప్రాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ మాట్లాడుతూ, శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ప్రతిరోజూ చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్నప్రాస కార్యక్రమాలు, మహిళలకు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యాభివృద్ధి, జ్ఞానప్రాప్తి కోసం అమ్మవారిని ప్రార్థిస్తూ భక్తులు విశేషంగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు.పి.ఎం.శ్రీ పథకంలో భాగంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల విద్యార్థులు ఆలయానికి ప్రత్యేకంగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దేవాలయ విశిష్టత, అమ్మవారి మహత్యాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, కమిటీ సభ్యులు దొడ్ల నారాయణరెడ్డి, దొడ్ల ఇందుమతి, భూపాల్ రెడ్డి, అల్లంపల్లి శివకుమార్, నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## ప్రజారోగ్య రక్షణలో రాజీ వద్దు..



నాగర్ కర్నూల్//**జనవరి 29 ఆకాంక్ష** : నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రజలకు, ముఖ్యంగా మాతా-శిశువులకు అందించే వ్యాక్సినేషన్ ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అత్యంత బాధ్యతతో పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్ స్పష్టం చేశారు. గురువారం ఆయన నాగర్ కర్నూల్ జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌ను సందర్శించి టీకాల నిల్వలు, పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.వ్యాక్సిన్ల నిల్వల్లో కొరత ఏర్పడకుండా ముందస్తుగా ఇండెంట్లు పంపించాలని, అత్యవసర అవసరాల కోసం ఎప్పటికప్పుడు సరిపడా స్టాక్ సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారు. కోల్డ్ చైన్ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, ఉష్ణోగ్రతలు, రిజిస్టర్లు, స్టాక్ ఎంట్రీలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు.ప్రభుత్వ లక్ష్యం మేరకు వంద శాతం వ్యాక్సినేషన్ సాధన దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన తెలిపారు. వ్యాక్సిన్ నిల్వలు, పంపిణీ వ్యవస్థలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ సురేష్ కుమార్, కళ్యాణ్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశం పరిశీలన...



నాగర్‌కర్నూల్ టౌన్//**జనవరి 29 ఆకాంక్ష** : బిజినపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని జిల్లా స్థాయి ఇన్స్ట్రక్షన్ ప్యానెల్ టీం సభ్యులు నిరంజన్ శివశంకర్, బాలగోపాల్ పరిశీలించారు. సమావేశం జరుగుతున్న తీరును, ఉపాధ్యాయుల పాల్గొనడాన్ని, బోధన సంబంధిత అంశాలపై జరుగుతున్న చర్చలను వారు సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలను సందర్శించిన ప్యానెల్ టీం, పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించాల్సిన రిజిస్టర్లు, రికార్డులు, విద్యా సంబంధిత డాక్యుమెంటేషన్‌పై ఉపాధ్యాయులకు స్పష్టమైన సూచనలు, సలహాలు అందజేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రికార్డుల నిర్వహణ ఉండాలని, విద్యార్థుల అభ్యాస స్థాయిని పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కృష్ణయ్య, రిసోర్స్ పర్సన్స్ శివకుమార్, రాజు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి ప్యానెల్ టీం ఇచ్చిన సూచనలు పాఠశాలల విద్యా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడతాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# వికారాబాద్ జిల్లా బంటారం మండలంలో ఘోరం....

### ప్రేమ వివాహానికి అంగీకరించలేదన్న

### కోపంతో తల్లిదండ్రుల హత్య...

వికారాబాద్//**జనవరి 29 ఆకాంక్ష** : వికారాబాద్ జిల్లా బంటారం మండలం యాచారం గ్రామంలో చోటుచేసుకున్న హృదయ విదారక ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. ప్రేమ వివాహానికి తల్లిదండ్రులు అంగీకరించలేదన్న కారణంతో కన్న కూతురే వారిని హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. యాచారం గ్రామానికి చెందిన నక్క సురేఖ అనే యువతి తన తల్లిదండ్రులకు మత్తు ఇంజెక్షన్లు ఇచ్చి హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. గ్రామానికి చెందిన నక్క సురేఖ సమీప ప్రాంతంలోని ఒక నర్సింగ్ హోంలో నర్సుగా విధులు నిర్వహిస్తోంది.రెండు సంవత్సరాల క్రితం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఒక యువకుడితో ఏర్పడిన పరిచయం క్రమంగా ప్రేమగా మారింది. ప్రేమను వివాహంగా మార్చుకోవాలని భావించిన సురేఖ తన తల్లిదండ్రులను ఒప్పించే ప్రయత్నం చేసింది.అయితే కుటుంబ పరువు, కులం, సామాజిక పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు ఈ వివాహానికి తీవ్రంగా వ్యతిరేకించారు. తల్లి దండ్రుల నిరాకరణతో మానసికంగా కుంగిపోయిన సురేఖ క్రమంగా వారిపై ద్వేషాన్ని పెంచుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రేమ వివాహానికి అడ్డుగా నిలుస్తున్నారన్న భావనతో తీవ్ర నిర్ణయానికి వచ్చిన ఆమె, తాను పనిచేస్తున్న నర్సింగ్ హోం నుంచి అనస్థీషియా మందును తెచ్చినట్లు విచారణలో వెల్లడైంది. ఒళ్లు నొప్పులకు మందు ఇస్తానని చెప్పి, అధిక మోతాదులో మత్తు మందు కలిగిన ఇంజెక్షన్లు తల్లిదండ్రులకు ఇచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు.ఇంజెక్షన్లు తీసుకున్న కొద్ది సేపటికే తల్లిదండ్రులు అస్వస్థతకు గురై మరణించారు.ఈ ఘటనను సహజ మరణంగా చిత్రీకరించేందుకు సురేఖ ప్రయత్నించింది.తల్లిదండ్రులు మృతి చెందిన అనంతరం తన అన్నకు సమాచారం ఇచ్చి, అకస్మాత్తుగా ఆరోగ్యం బాగోలేక చనిపోయారని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే మృతుల పరిస్థితులు, యువతి ప్రవర్తనపై కుటుంబ సభ్యులకు అనుమానం కలగడంతో పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు యాచారం గ్రామానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. మృతదేహాలపై అనుమానాస్పద లక్షణాలు కనిపించడంతో పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదికలో మత్తు మందుల ప్రభావంతోనే మృతి చెందినట్లు ప్రాథమికంగా తేలడంతో కేసు మలుపు తిరిగింది. పోలీసులు సురేఖను అదుపులోకి తీసుకుని లోతుగా విచారించగా, చివరకు తానే తల్లిదండ్రులను హత్య చేసినట్లు ఆమె పోలీసుల ముందు అంగీకరించింది.ప్రేమ వివాహానికి తల్లి దండ్రులు అంగీకరించలేదన్న కోపంతోనే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సురేఖ వాంగ్మూలం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. నర్సింగ్ హోంలో పనిచేసే సమయంలో మందులపై ఉన్న అవగాహనను దుర్వినియోగం చేసి ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఉపయోగించిన అనస్థీషియా మందు వివరాలు, నర్సింగ్ హోం నుంచి అది ఎలా తీసుకువచ్చిందన్న అంశాలపై కూడా విచారణ కొనసాగుతోంది.ఈ ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి నిందితురాలిని అధికారికంగా అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలిస్తూ, నర్సింగ్ హోం యాజమాన్య బాధ్యతపై కూడా విచారణ చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.కన్న కూతురే తల్లిదండ్రుల ప్రాణాలు తీసిన ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. సురేఖ తల్లి దండ్రులు మంచివారిగా, గ్రామంలో ఎలాంటి వివాదాలు లేని వారిగా పేరుండటంతో గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రేమ, వివాహం పేరుతో కుటుంబాల్లో పెరుగుతున్న విభేదాలు చివరకు ఇలాంటి ఘోరాలకు దారి తీస్తున్నాయంటూ గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా బంటారం మండలంలో చోటుచేసుకున్న ఈ ఘటన, ప్రేమ వ్యవహారాల్లో తీసుకునే తొందరపాటు నిర్ణయాలు ఎంతటి అనర్థాలకు దారి తీస్తాయో మరోసారి చాటిచెప్పిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

## గోవింద నామ స్మరణతో మారుమ్రోగిన వెల్దుర్తి వేంకటేశ్వర స్వామి ఆలయం.





వెల్దుర్తి, **జనవరి 29 ఆకాంక్ష** : కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మరియు అయ్యప్ప స్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పరుశరామ హెల్పింగ్ హాండ్స్ ,మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్ష గోవిందనామా పారాయణము, సంకీర్తన కార్యక్రమం గోవింద నామ సంకీర్తనతో ఎంతో ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు ఆలయ కమిటీ శ్రీధర్ శర్మ ముందుగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి గోవింద నామ సంకీర్తనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన వెంకటేశ్వర స్వామి భక్తులు మరియు కె.వి.ఆర్ జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఏకల్ వెల్దుర్తి సంచ్ ఉపాధ్యాయులు పాల్గొని గోవింద నామ లక్ష జపము చేశారు. భాగవతోత్తముడు వెంగళ్రెడ్డి విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.ఈ సందర్భంగా పరుశరామ హెల్పింగ్ హ్యాండ్స్ శ్రీధర్ శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రులను దైవంలా చూసుకోవాలని వారిని పొరపాటున కూడా వృద్ధాశ్రమంలో చేర్చరాదని సనాతన ధర్మానికి ముఖ్యమైన నియమం తల్లిదండ్రులను దైవంలా చూసుకోవడమేనని తెలిపారు.హరి సింహ నాయుడు, వెల్దుర్తి కె.వి.ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ మధు,వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు గోపీనాథ్ నాయుడు, వైద్యం రామానాయుడు, జిల్లె బుడకల జనార్దన్, ఏకల్ సంచ్ ప్రముఖ్ సత్యం, సుధాకర్, చెంచయ్య స్వామి, ఆటో రామకృష్ణ తదితరులు ప్రసంగించారు. దేవుని మీద ధ్యాసను పెంచుకోవాలని గోవిందనామ సంకీర్తనం ద్వారా అనేక కష్టనష్టాలలో ఆ స్వామి దయతో వాటిని ఎదుర్కొనే మనోన్నిబ్బరం శక్తి వస్తుందని, కనుక యువకులు దురలవాట్లకు దూరంగా ముఖ్యంగా దైవం మీద భక్తితో ఉండాలని వారు కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం లో వెంకటేశ్వర స్వామి దర్శనానికి కంపార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తులకు ముఖ్యంగా ఆధ్యాత్మిక గ్రంథాలు చదువుకునే అవకాశం కల్పించేలా పెద్దలు నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోను ఆలయ చైర్మన్ను ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వర స్వామి భక్తులందరూ వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజా సమస్యలపై గళం విప్పిన మెరుగు నరేష్...

### 4వ వార్డు నుంచి జనసేన అభ్యర్థిగా మెరుగు నరేష్ నామినేషన్...

### పెద్దపల్లి జిల్లా మున్సిపల్ బరిలో జనసేన శంఖారావం...



పెద్దపల్లి//**జనవరి 29 ఆకాంక్ష** : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో పెద్దపల్లి పట్టణ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. ప్రధాన రాజకీయ పార్టీలకు దీటుగా జనసేన పార్టీ రంగంలోకి దిగుతూ తన ఉనికిని స్పష్టంగా చాటుతోంది. నామినేషన్ల పర్వం ప్రారంభమైన నేపథ్యంలో, పెద్దపల్లి పట్టణ 4వ వార్డు నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా మెరుగు నరేష్ నామినేషన్ పత్రాలను అధికారికంగా దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం మెరుగు నరేష్ మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో పారదర్శకత పూర్తిగా కొరవడిందని విమర్శించారు. ప్రజా సమస్యలను పట్టించుకునే నాయకత్వం లేకపోవడం వల్ల సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తాను ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచానని, వార్డు అభివృద్ధికి కొత్త దారులు చూపించగలనన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన అభ్యర్థులు నేరుగా రంగంలోకి దిగడంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యువత, మహిళా ఓటర్లు జనసేన వైపు ఆకర్షితులవుతుండటం ప్రధాన పార్టీల్లో ఆందోళనకు కారణమవుతోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమంతో పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికలు మునుపెన్నడూ లేని విధంగా ఉత్కంఠభరితంగా మారుతున్నాయని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కేసీఆర్‌కు సిట్ నోటీసులు రాజకీయ కక్ష్యే...

### మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి.



జడ్చర్ల//**జనవరి 29 ఆకాంక్ష** : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) కి ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లాలో విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో ఆయన ఈ మేరకు స్పందించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా సమర్థవంతమైన పాలన అందించిన కేసీఆర్ గారిపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష్య సాధింపుతో ముందుకు వెళ్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్షాన్ని లక్ష్యంగా చేసుకుని నోటీసుల రాజకీయాన్ని చేస్తోందని విమర్శించారు.బొగ్గు స్కాం అంశంపై సమాధానం చెప్పే ధైర్యం లేకనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరుసగా నోటీసుల డ్రామాకు తెరలేపుతున్నారని డా. లక్ష్మారెడ్డి అన్నారు. పాలనా వైఫల్యాలు, కాంగ్రెస్ పార్టీపై ఉన్న వరుస స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సిట్ నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు.ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బీఆర్ఎస్ నాయకులు సింహాల్లా గర్జిస్తూనే ఉంటారని స్పష్టం చేశారు. కేసీఆర్ వెంట తెలంగాణ సమాజం మొత్తం అండగా నిలిచిందని, ప్రజల మద్దతుతోనే ఈ రాజకీయ దాడులను తిప్పికొడతామని తెలిపారు.కేసులు, నోటీసులకు బీఆర్ఎస్ భయపడదని, అక్రమ కేసులపై ప్రజా క్షేత్రంలోనే సమాధానం ఇస్తామని డా. సి. లక్ష్మారెడ్డి తేల్చిచెప్పారు.

## భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహణ...

### వెల్దుర్తి గంగమ్మ గుడిలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు...



వెల్దుర్తి ,**జనవరి 29 ఆకాంక్ష** : భీష్మ ఏకాదశి సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రసిద్ధ గంగమ్మ గుడి దేవాలయంలో భీష్మ ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గంగపుత్రులందరూ పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా భీష్ముని మహోన్నత వ్యక్తిత్వం, ఆయన చూపిన త్యాగం, ధర్మపట్ల ఆయనకు ఉన్న అచంచలమైన నిబద్ధతను వక్తలు వివరించారు.భీష్ముడు తన జీవితాన్ని ధర్మ మార్గంలోనే సాగించి సమాజానికి ఆదర్శంగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు.యువత భీష్ముని ఆదర్శాలను అనుసరించాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు, భక్తిగీతాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భీష్ముని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గంగపుత్ర సోదరులందరూ ఐక్యతతో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.భీష్మ ఏకాదశి వేడుకలు భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో శాంతియుతంగా ముగిశాయి.

## పౌష్టికాహారంతోనే క్షయంపై విజయం డాక్టర్ రఫీక్



నాగర్ కర్నూల్ టౌన్ **జనవరి 29 ఆకాంక్ష** : బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకుంటే క్షయ వ్యాధిని సమర్థంగా ఎదుర్కోవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫీక్ పేర్కొన్నారు. బిజినపల్లి మండల కేంద్రంలో గురువారం ఎస్బిఐ సౌజన్యంతో భవిష్య భారత్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి రోగులకు డ్రై న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో తిమ్మాజీపేట, ఆవంచ, లట్టుపల్లి, బిజినేపల్లి, పాలెం ఆరోగ్య కేంద్రాల పరిధిలోని క్షయ వ్యాధి రోగులకు గత ఐదు నెలలుగా బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. న్యూట్రిషన్ కిట్లు అందజేసిన అనంతరం డాక్టర్ రఫీక్ మాట్లాడుతూ, టీబీ రోగులకు మందులతో పాటు పౌష్టికాహారం అత్యంత కీలకమని అన్నారు. సమతుల ఆహారం లేకుండా కేవలం మందులతోనే టీబీ పూర్తిగా నయం కాదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమకు అందుబాటులో ఉన్న గుడ్డు, పాలు, పండ్లు, ఆకుకూరలు, మాంసం వంటి పౌష్టికాహారాన్ని తీసుకుంటే టీబీ రోగి శారీరకంగా బలపడతాడని, దాంతో వ్యాధి త్వరగా నయమవుతుందని సూచించారు. క్రమం తప్పకుండా మందులు వేసుకుంటూ పూర్తికాల చికిత్సను అనుసరించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా మందులు తీసుకోవడం, వైద్య ఆరోగ్య విజ్ఞానాన్ని పాటించడం ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా అడ్డుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్ కుమార్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మినహాజ్,ఎంపీహెచ్ఈఓ నరేందర్, భవిష్య భారత్ మేనేజర్ గోపి, సూపర్వైజర్లు గంగా, శ్రీనివాసులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంద్రనగర్ సీసీ రోడ్ పనులను పర్యవేక్షించిన

## కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు...



ఉప్పల్ **జనవరి 29 ఆకాంక్ష** : రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్, వివిహెచ్ స్కూల్ లైన్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు అధికారులతో కలిసి పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రామంతపూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్వేత, హెచ్ఎండబ్ల్యూఎస్ సూపర్వైజర్ జంగయ్య, మహేందర్, బీజేపీ నాయకులు కొండ కృష్ణమూర్తి, సంకూరి కుమారస్వామి, శీలం సోమశేఖర్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల ఇంటి వద్దకే ఎఫ్ ఆర్ ఐ కాపీ..



మెదక్/ **జనవరి 29 ఆకాంక్ష** : తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ నూతనంగా ప్రారంభించిన సి మిత్ర అప్లికేషన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని మెదక్ పట్టణ సీఐ మహేష్ తెలిపారు. గురువారం జిల్లాలోని మొదటిసారిగా మెదక్ పట్టణంలోని సి మిత్ర అప్లికేషన్ ద్వారా నమోదైన కేసులో దివ్యాంగురాలు అయినా మహిళకు పట్టణ సీఐ మహేష్ ఇంటి వద్దనే ఫిర్యాదు తీసుకున్నాడు. దివ్యంగురాలకు ఎఫ్ ఆర్ ఐ కాపీని అందజేశారు. సిఐ మాట్లాడుతూ.. ఏ సమస్య ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే తక్షణమే ఇంటి వద్దకే వచ్చి ఫిర్యాదు నమోదు చేస్తామని చెప్పడం జరిగింది. పలవురు ఆడపడుచులు కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమానికి శుభ సూచకమని ప్రశంసలు, ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సచివాలయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు .

### అవకతవకలపై మండిపడ్డ పంచాయతీ ఈవో లక్ష్మీనాథ్.



వెల్దుర్తి/**జనవరి 29 ఆకాంక్ష** : కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని సచివాలయం2, సచివాలయం3లను పంచాయతీ ఈవో లక్ష్మీనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్‌లను పరిశీలించగా, పలు అవకతవకలు వెలుగులోకి వచ్చాయి.రిజిస్టర్లలో నమోదైన వివరాలు సరిగా లేకపోవడంపై ఈవో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా డ్యూటీలకు హాజరవుతుండటం, డ్యూటీకి వచ్చి సంతకం చేసి వ్యక్తిగత పనులపై బయటకు వెళ్లిపోవడం సరికాదని హెచ్చరించారు.సచివాలయానికి వచ్చిన ప్రజలు ఉద్యోగులను అడిగితే "ఫీల్డ్‌కు వెళ్లాం కాసేపట్లో వస్తాం" అంటూ అబద్ధాలు చెప్పడం, ప్రజలను పట్టించుకోకుండా "ఇప్పుడు రాడ అప్పుడు రా" అంటూ తిప్పుకుంటున్నారని స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్న విషయాన్ని ఈవో లక్ష్మీనాథ్ తెలిపారు.ఇకనైనా సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో, సమయపాలనతో విధులు నిర్వర్తించాలనీ, లేనిపక్షంలో సంబంధిత సిబ్బందిపై మెమోలు జారీ చేసి, ఆ రోజు జీతం ఉపసంహరించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఈవో స్పష్టం చేశారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు.

# నామినేటెడ్ పాలకవర్గంతో.. రైతులకు మేలు జరిగేనా..?

**సహకార సంఘాలలో ఎన్నికలను రద్దు చేస్తూ నామినేటెడ్ పదవుల నియామకానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఇంతకుముందు వ్యవసాయ సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించి డైరెక్టర్ల మద్దతుతో చైర్మన్ పదవి దక్కుతుండేది.**



నామినేటెడ్ పాలకవర్గంతో.. రైతులకు మేలు జరిగేనా.

సహకార సంఘాలలో ఎన్నికలను రద్దు చేస్తూ నామినేటెడ్ పదవుల నియామకానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఇంతకుముందు వ్యవసాయ సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించి డైరెక్టర్ల మద్దతుతో చైర్మన్ పదవి దక్కుతుండేది. కానీ ప్రభుత్వం ప్రస్తుతం డైరెక్టర్లను, చైర్మన్, వైస్ చైర్మన్‌లను నామినేటెడ్‌గా నియమిస్తే సంఘంలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం లేకపోలేదు. రైతుల ఓట్లతో ఎన్నుకున్న పాలకవర్గానికి తెలియకుండా కొందరు చైర్మన్లు అవకతవకలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి.. అలాంటిది ఎలాంటి ఎన్నికలూ లేకుండా నామినేటెడ్ పోస్టులు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందా? అనే సందేహాలు రైతులలో నెలకొన్నవి. రైతులచే ఎన్నుకోబడే చైర్మన్‌లను నామినేటెడ్‌గా ప్రకటించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు.

## రైతులకు పదవులు దక్కేనా

సొసైటీలో ప్రభుత్వం నామినేటెడ్‌గా పదవులు భర్తీ చేస్తే అందులో ఏ పార్టీకి చెందని రైతులకు ఆ పదవులు దక్కుతాయా అనే సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న పార్టీకి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు అందులో ఒకవేళ చైర్మన్ అవకతవకలకు పాల్పడితే చైర్మన్‌ను ఎవరు ప్రశ్నిస్తారు. అంతా ఒక గూటికి చెందిన నాయకులే కనుక ప్రశ్నించే అవకాశం అక్కడ ఉండదు.. సొసైటీలో 13 మంది డైరెక్టర్లు ఉండగా, ఏడుగురితో చైర్మన్ పదవి కైవసం చేసుకోవచ్చు. కొన్ని సొసైటీలలో రెండు పార్టీలకు చెందిన డైరెక్టర్లు చెరో సగం విజయం సాధిస్తే అక్కడ సొసైటీ పాలక వర్గంలో తీసుకునే నిర్ణయాలన్నిటిలోనూ ప్రతిపక్ష డైరెక్టర్‌లకు వివరించాల్సి ఉంటుంది గనుక అక్కడ అవకతవకలకు తక్కువ అవకాశాలు ఉంటాయి.

## సహకార సంఘాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు 01 ఆగస్టు 1964 నుండి ఒక ప్రత్యేక చట్టం ద్వారా అమలు చేయబడ్డాయి. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు, పంట రుణాలు రైతుల వద్దకు నేరుగా చేరేందుకు ఒక గొప్ప ఆలోచనతో సహకార సంఘాలు అప్పట్లో ఏర్పాటు చేయబడ్డాయి. సహకార సంఘ చట్టంలో సభ్యులుగా చేరిన రైతులకు ఓటు హక్కు కల్పించారు. సంఘానికి ఎన్నికలు జరిగే సమయంలో అందులో సభ్యత్వం ఉన్న ప్రతి రైతు ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. రైతులు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండానే పాలకవర్గాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని ప్రతిపాదనలు ఉన్నాయి.

## నామినేటెడ్ పదవులకు ఖర్చు ఉండదా

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఖర్చులు తగ్గించాలని సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్‌గా నియమించాలని భావిస్తోంది. కానీ నామినేటెడ్‌గా పదవులు దక్కితే వాళ్లకు ఖర్చులు ఉండవా? అనేది ప్రశ్నతకంగా మారింది. నామినేటెడ్ పదవుల విపరీతమైన డిమాండ్ ఉంది. పదవి పొందిన వారు రాజకీయ పార్టీల మీటింగ్‌లు పెడితే దాని ఖర్చు వారు భరించాల్సిందే. లేదా పార్టీకి ఫండింగ్ ఇయ్యాల్సిందే. ఇది ముందు నుంచి అనేక నామినేటెడ్ పదవులలో జరుగుతున్న తంతే...

## ఎన్నికల ఖర్చులే కారణం అయితే...

ఎన్నికలు నిర్వహించేందుకు అయ్యే ఖర్చులే నామినేటెడ్‌కు కారణమైతే ప్రాథమిక సహకార సంఘ ఎన్నికలలో సంఘం మొత్తానికి కలిపి ఒకే పోలింగ్ బూత్‌లో ఎన్నికలు నిర్వహిస్తారు. దానికి అయ్యే ఖర్చు చాలా తక్కువ. అదే గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రతి గ్రామంలో పోలింగ్ బూతులు నిర్వహిస్తారు వీటికి ఖర్చు చాలా ఎక్కువ. రెండిటినీ పోలిస్తే గ్రామపంచాయతీ ఎన్నికల ఖర్చు వ్యయం ఎక్కువే అవుతుంది. రాబోయే రోజులలో ఎన్నికల ఖర్చులు తగ్గించాలంటే సర్పంచ్, పాలకవర్గం, ఎంపీపీ, పాలకవర్గం, జడ్పీటీసీ పాలకవర్గాలను కూడా నామినేటెడ్ పదవులుగా ప్రకటించాలి కదా..

# వైభవంగా లక్ష తులసీ ఉత్సవం..



నాగర్ కర్నూల్ టౌన్//**జనవరి 29 ఆకాంక్ష :** వట్టెం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం నాడు లక్ష తులసీ అర్చన ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సి వి శేషారెడ్డి దంపతుల కైంకర్యంతో ప్రతి ఏటా వట్టెం వెంకన్న సన్నిధిలో నిర్వహించే ఈ ఉత్సవాలు దేవస్థాన ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు, నరసింహాచార్యులు, నవీన్ స్వామి, తివారి అర్చక బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో తులసి దళాలతో ఉత్సవంలో పాల్గొన్నారు. దేవస్థాన వ్యవస్థాపక ట్రస్టీ సందడి ప్రతాప్ రెడ్డి దంపతులు, వికాస తరంగిణి ఉమ్మడి జిల్లా సమన్వయకర్త బండారు రాజశేఖర్, భరత్, చంద్రా రెడ్డి, గుబ్బ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మూడు గంటల్లో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం.

### పంచాయతీ ఈవో, కార్మికుల సేవలకు కాలనీవాసుల అభినందనలు.





వెల్దుర్తి//**జనవరి 29 ఆకాంక్ష :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండల కేంద్రం 14వ వార్డులో ఏర్పడిన డ్రైనేజీ కాలువ సమస్యను పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కేవలం మూడు గంటల్లోనే పరిష్కరించారు. వెల్దుర్తి మండల పంచాయతీ ఈవో లక్ష్మీనాద్ ఇంటి పన్నుల సేకరణ కార్యక్రమంలో భాగంగా వీధి వీధి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో 14వ వార్డులోని ఒక వీధిలో డ్రైనేజీ కాలువ పూర్తిగా బ్లాక్ కావడంతో మురుగు నీరు రోడ్డుపైకి, ఇళ్ల ముందుకు చేరి తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు ఈవో దృష్టికి తీసుకువచ్చారు.కాలనీవాసుల సమస్యను వెంటనే గమనించిన పంచాయతీ ఈవో లక్ష్మీనాద్ సంబంధిత పంచాయతీ కార్మికులకు సమాచారం అందించగా, వారు వెంటనే స్పందించి కేవలం మూడు గంటల్లోనే డ్రైనేజీ కాలువను శుభ్రపరిచి సమస్యను పూర్తిగా పరిష్కరించారు.ఈ తక్షణ చర్యలపై 14వ వార్డు కాలనీవాసులు పంచాయతీ ఈవో లక్ష్మీనాద్‌తో పాటు పంచాయతీ కార్మికుల పనితీరును ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు.ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే ఇటువంటి అధికారులు, ఉద్యోగులు అరుదుగా ఉంటారని పేర్కొంటూ, సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# 29వ తేదీ గడిచినా ఒక్క సంతకం లేదు!

### చెరుకులపాడు గ్రామ సచివాలయంలో హాజరు రిజిస్టర్లపై తీవ్ర నిర్లక్ష్యం.







వెల్దుర్తి//**జనవరి 29 ఆకాంక్ష :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామ సచివాలయంలో ఉద్యోగుల నిర్లక్ష్యం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. జనవరి నెల 29వ తేదీ గడిచినా, కొందరు సచివాలయ ఉద్యోగులు హాజరు రిజిస్టర్లో ఒక్కరోజు కూడా సంతకం చేయకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. సచివాలయంలో హాజరు రిజిస్టర్ నామమాత్రంగానే ఉండటం, అందులో సంతకాలు లేకపోవడం ద్వారా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారా? లేక తనిఖీలు ఉన్నప్పుడు మాత్రమే సంతకాలు పెట్టాలనే ఉద్దేశంతో ఉన్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు పనుల నిమిత్తం సచివాలయానికి వెళితే ఉద్యోగులు అందుబాటులో లేకపోవడం, ఫోన్ ద్వారా సంప్రదించగా "మేము ఫీల్డ్‌లో ఉన్నాండ తరువాత రండి" అని సమాధానం ఇవ్వడం సర్వసాధారణంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిజంగా ఉద్యోగులు ఫీల్డ్ డ్యూటీలో ఉన్నారా? లేక ఆన్‌లైన్‌లో హాజరు నమోదు చేసి వ్యక్తిగత పనుల కోసం వెళ్లిపోతున్నారా? సాయంత్రం తిరిగి వచ్చి హాజరు నమోదు చేసి వెళ్లిపోతున్నారా? అనే అపోహలు రోజురోజుకు పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ విషయమై ఎంపీడీవో సుహాసినిమ్మను ప్రశ్నించగా, చెరుకులపాడు సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇకపై ఇటువంటి తప్పిదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.అలాగే, సచివాలయ ఉద్యోగులు హాజరు రిజిస్టర్లలో క్రమం తప్పకుండా సంతకాలు చేయడంతో పాటు, మూమెంట్ రిజిస్టర్‌లో ఎక్కడికి వెళ్తున్నారు, ఏ పని నిమిత్తం వెళ్తున్నారు అనే వివరాలను స్పష్టంగా నమోదు చేస్తే ప్రజలకు కూడా స్పష్టత ఉంటుందని పరిసర గ్రామాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# సమ్మక్కసారలమ్మ జాతరకు నూతన తారు రోడ్లు పూర్తి..

### ఇచ్చిన మాట తప్పేది లేదు: ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు...





పెద్దపల్లిటౌన్//**జనవరి 29 ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా తుర్కల మద్దికుంట గ్రామంలో సమ్మక్కసారలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రోజున జాతర సందర్భంగా గద్దెలపై కొలువుతీరిన వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే అనంతరం స్థానిక నాయకులు, జాతర కమిటీ సభ్యులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు, పడిగిద్ద రాజులను కూడా ఎమ్మెల్యే విజయరమణ రావు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, తుర్కల మద్దికుంట గ్రామంలో సమ్మక్కసారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇచ్చిన హామీ మేరకు రూ.1 కోటి రూపాయల నిధులతో నూతన తారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేశామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేర్చడమే తన ధ్యేయమని, ఇచ్చిన మాట తప్పేది లేదని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాతర కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. రవాణా, భద్రత, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాల్లో అన్ని ఏర్పాట్లు సమర్థంగా నిర్వహించాలని కోరారు. జాతర విజయవంతంగా జరిగేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తుర్కల మద్దికుంట గ్రామంలో సమ్మక్కసారలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు గారు వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రోజున జాతర సందర్భంగా గద్దెలపై కొలువుతీరిన వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే గారు, అనంతరం స్థానిక నాయకులు, జాతర కమిటీ సభ్యులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు, పడిగిద్ద రాజులను కూడా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా సాగింది. తుర్కల మద్దికుంట గ్రామంలో సమ్మక్కసారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇచ్చిన హామీ మేరకు రూ.1 కోటి రూపాయల నిధులతో నూతన తారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేశామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేర్చడమే తన ధ్యేయమని, ఇచ్చిన మాట తప్పేది లేదని స్పష్టం చేశారు.సమ్మక్కసారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాతర కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. రవాణా, భద్రత, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాల్లో అన్ని ఏర్పాట్లు సమర్థంగా నిర్వహించాలని కోరారు. జాతర విజయవంతంగా జరిగేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

### బిజినేపల్లి మండలం కారుకొండలో

# భూమి కోసం దాయాదుల ఘర్షణ..

### విచక్షణారహితంగా గొడ్డలితో దాడిడ

### ప్రాణాపాయ స్థితిలో మహమ్మద్ ఫయాజ్...



నాగర్ కర్నూల్//**జనవరి 29 ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం కారుకొండ గ్రామంలో భూ వివాదం ఘర్షణకు దారితీసి, ఒకరు ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహమ్మద్ ఫయాజ్ (45)పై అతని దాయాదులు విచక్షణా రహితంగా గొడ్డలితో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో ఫయాజ్ ముఖం, తలపై తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా మారింది.బాధితుడి భార్య రహీమునిసా బేగం బిజినేపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. కారుకొండ గ్రామంలో మహమ్మద్ ఫయాజ్ కుటుంబానికి, అతని పెద్దనాన్న కుమారులైన మహమ్మద్ ఖలీలుల్లా, మహమ్మద్ కలీముల్లా కుటుంబానికి వ్యవసాయ భూమి ఉంది. భూ పంపకాల విషయంలో ఇటీవల ఇరువర్గాలు హద్దులు ఏర్పాటు చేసుకునేందుకు ఒప్పందాలు చేసుకున్నప్పటికీ, పూర్తి స్థాయి డాక్యుమెంటేషన్ పూర్తికాలేదు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఆ భూమిని ట్రాక్టర్‌తో దున్నుతుండగా ఇరువర్గాల మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణకు దారితీసింది.అందరి సమక్షంలోనే ఖలీలుల్లా, అతని తమ్ముడు కలీముల్లా తదితరులు గొడ్డలితో ఫయాజ్‌పై దాడి చేశారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటన సమయంలో పలువురు ప్రత్యక్ష సాక్షులు అక్కడ ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామస్తుల సహాయంతో తీవ్రంగా గాయపడిన ఫయాజ్‌ను హుటాహుటిన నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి మరింత విషమించడంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి రిఫర్ చేశారు.బాధితురాలు రహీమునిసా బేగం ఫిర్యాదు మేరకు బిజినేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బిజినేపల్లి ఎస్సై శ్రీనివాసులు జిల్లా జనరల్ ఆసుపత్రిని సందర్శించి బాధిత కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రైవసీ.. ప్రాధాన్యతలు..! యువతలో మారుతున్న ధోరణి

**స్మార్ట్‌ఫోన్‌లలో నిమగ్నమై సెర్చ్ చేస్తున్నప్పుడు, సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తున్నప్పుడు, వివిధ యాప్‌లలో మాట్లాడుతున్నప్పుడు మనకు తెలియకుండానే మన సమాచారాన్ని సేకరించే టెక్నాలజీ ఇప్పుడు అందుబాటులో ఉంది.**



ప్రైవసీ ప్రతీ వ్యక్తి గోప్యత వంటివి వ్యక్తుల జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. వ్యక్తిగత జీవితం, అభిప్రాయాలు, కుటుంబ వ్యవహారాలు, అలవాట్లు వంటి విషయాల్లో చాలా మంది సరిహద్దులు పాటించేవారు. కొన్ని విషయాలను బయటకు చెప్పకపోయేవారు. కానీ ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావడం, సోషల్ మీడియా హవా పెరగడంతో ప్రైవసీలోనూ సడలింపులు స్టార్ట్ అయ్యాయి. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు చాలా తక్కువ మంది అనేక విషయాల్లో గోప్యత అంత ముఖ్యమైందని భావించడం లేదు. అత్యంతక వ్యక్తిగతమైన విషయాల్లో తప్ప అన్నింటిలోనూ గోప్యతను పాటించాలని చాలామంది అనుకోవడం లేదు. ఆధునిక యువతలో ధోరణి క్రమంగా పెరుగుతోంది. - దిశ, ఫీచర్స్

## అంతా ఆటోమేటిక్

ప్రైవసీ ఇప్పుడు పూర్తిగా అంతర్ధానం కాలేదు. కానీ ఆటోమేటిక్‌గా మారిపోయింది. మనం స్మార్ట్‌ఫోన్‌లలో స్క్రోల్ చేస్తూ, స్వైప్ చేస్తూ, స్మార్ట్ డివైస్‌లతో మాట్లాడుతుండగా, టెక్నాలజీ మన గురించి మనకు తెలియకుండానే ఎక్కువ సమాచారాన్ని సేకరిస్తోంది. ప్రస్తుతం ఇది యాక్టివ్‌గా ఉందని నిపుణులు అంటున్నారు. ఇలాంటి ట్రాకింగ్ కొన్ని సార్లు డిస్టోపియన్ నవలలాగా అనిపిస్తుంది. రోజువారీ జీవితంలో మనల్ని ట్రాక్ చేసే 10 నిజమైన మార్గాలు ఉన్నాయి. ఇవి సోషల్ మీడియా, సెర్చ్ ఇంజిన్‌లు, ఈమెయిల్‌లు, యాప్‌లు, కుకీలు, మొబైల్ డివైస్‌లు, వై-ఫై, సర్వైలెన్స్ కెమెరాలు, ఆన్‌లైన్ షాపింగ్, హోమ్ డివైస్‌లు వంటివి.

## సెర్చ్ ఇంజిన్ల కీ రోల్

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల విషయానికి ఫేస్‌బుక్ సహా పలు ఇతర వేదికలు కూడా మన రాజకీయ ఆలోచనలు, వయసు, స్నేహితుల లోకేషన్లు, ఉపయోగిస్తున్న డివైస్‌లు వంటి సమాచారాన్ని ట్రాక్ చేసి, వ్యక్తిగతీకరించిన (గ్రావతీంశీఖుశ్రీఅఓవస)యాడ్‌లు చూపిస్తాయి. సెర్చ్ రిజల్ట్‌లలో గూగుల్ వంటి ఇంజిన్‌లు మన సెర్చ్ క్వెరీలు, క్లిక్ చేసిన యాడ్‌లు, వీడియోలు, ఇమేజ్‌లు, లింక్‌లను స్టోర్ చేస్తాయి. అయితే అన్నీ ట్రాక్ చేస్తాయని కాదిక్కడ. సోషల్ మీడియా వేదికల్లో ప్రైవసీ ఉంటుందని గుడ్డిగా నమ్మాల్సిన అవసరం లేదనే విషయాన్ని గుర్తించాలి. ఈమెయిల్‌లలో థర్డ్-పార్టీ కంపెనీలు/యాప్‌లు అంతర్లీనంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఎప్పుడు ఏం క్లిక్ చేశాం. ఏం ఓపెన్ చేశాం. ఏ డివైస్ ఉపయోగించాం విషయాలను మన స్థానాన్ని ట్రాక్ చేస్తాయి. యెల్ప్, టిండర్, స్నాప్‌చాట్ వంటివి యాప్‌లు ఇందుకు చక్కటి ఉదాహరణ. ఇవి లోకేషన్ యాక్సెస్ అడిగినప్పుడు ఏం అవుతుందిలే అని అందరూ యాక్సెస్ చేస్తుంటారు. కానీ అవి మనం ఎక్కడున్నామో తెలుసుకుంటాయి. కుకీలు సైట్‌లు మన మునుపటి విజిట్‌లు, ప్రాధాన్యతలు గుర్తుంచుకుని యాడ్‌లు టార్గెట్ చేస్తాయి. అయితే బ్రౌజర్‌లలో వీటిని డిసేబుల్ చేయవచ్చు కూడా.

## హ్యాకర్లు యాక్సెస్ చేయొచ్చు

మొబైల్ డివైస్‌లు సెన్సార్‌ల ద్వారా ఫిజికల్ ఉపయోగాలు లైట్, టెంపరేచర్ వంటి పర్యావరణ కారకాలు, కాల్ రికార్డులు, జీపీఎస్ ద్వారా లోకేషన్‌ను ట్రాక్ చేయడం వంటివి చేస్తాయి. పబ్లిక్ వై-ఫైలు అన్‌సెక్యూర్డ్‌గా ఉంటే హ్యాకర్లు మన డివైస్‌లను యాక్సెస్ చేసి సోషల్ సెక్యూరిటీ, క్రెడిట్ కార్డ్ వివరాలు తీసుకోవచ్చు. సర్వైలెన్స్ కెమెరాలు ప్రపంచవ్యాప్తంగా 245 మిలియన్ల ఇన్‌స్టాల్ అయి మానిటరింగ్ చేస్తున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ మన షాపింగ్ హ్యాబిట్‌ల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని రివీల్ చేసి టార్గెటెడ్ యాడ్‌లను ఆన్‌లైన్ వేదికల్లో ప్రదర్శిస్తుంది. హోమ్ డివైస్‌లు గూగుల్ హోమ్, అలెక్సా వంటివి క్వెరీలు, సంభాషణలను రికార్డ్ చేస్తాయి. వీటిని యాక్సెస్ చేసి డిలీట్ చేయవచ్చు. డిలీట్ చేయకుంటే ప్రైవసీ రిలేటెడ్ ఇష్యూస్ కూడా తలెత్తవచ్చు. మొత్తానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న ఈ రోజుల్లో ప్రైవసీ గురించి పెద్దగా పట్టింపులు లేకపోవడం, నార్మలైజ్ అనుకోవడం వంటి అభిప్రాయంతో ఉన్నవారికి సమస్య ఏం లేదు. ప్రతీ విషయాన్ని గోప్యతగా భావించేవారికి మాత్రం స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా వేదికలు కూడా భద్రతను కల్పించలేవమో!!

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com